రూ.66,66,666 అలంకారం



పెదనందిపాడు మండలంలోని నాగులపాడులో వినాయక చవితి వేడుకల్లో భాగంగా శ్రీరామ యూత్ ఆధ్వర్యాన కోదండ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమకు సోమవారం గ్రామస్థులు రూ.66,66,666 (అన్నీ రెండు వేల నోట్లు)తో శోభాయమానంగా అలంకరించారు.

- న్యూస్‌టుడే, నాగులపాడు (పెదనందిపాడు)

ఈనాడు గుంటూరు

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు

కల్తీ... హానికారం

దాడులు సరే.. చర్యలు ఎప్పుడో?

చాపకింద నీరులా విక్రయాలు

శీతల గోదాముల్లోనే బస్తాలు

ఈనాడు, గుంటూరు

గుంటూరు నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లోని శీతల గోదాములు, కారం మిల్లులపై గత నవంబరులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆహార కల్తీ నియంత్రణ అధికారులు దాడులు చేసి నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపారు. ఫలితాలు వచ్చిన తర్వాత కొందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా మరికొందరిపై జరిమానా విధించడానికి జిల్లా సంయుక్త పాలనాధికారి కోర్టుకు పెట్టారు. వీరిపై విచారణ కొనసాగుతోంది. ఇప్పటివరకు

మిగతా 15లో

జిల్లా సంయుక్త పాలనాధికారి కోర్టులో ఉన్న కేసులు **27**

గత ఏడాది నమూనాల్లో ఫలితాలు

మొత్తం సేకరించినవి: 97

హానికరం కావని నిర్ధారించినవి : 39

హానికరమైనవి : 30

నాసిరకంగా గుర్తించినవి : 38

క్రిమినల్ కేసులు నమోదు చేయగా న్యాయస్థానంలో విచారణలో ఉన్నవి **27**



నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించిన నేపథ్యంలో తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మనోజ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు శైలజారాణి, తెలుగుమహిళా కార్యదర్శి మంజూషా తదితరులు బహూకరించిన ఖడ్గాన్ని చేబూనిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



తాలు కాయలతో తయారు చేసిన కారం

నాణ్యమైనది

మిర్చి యార్డు వద్ద ఉన్న ఓ మిల్లులో కారం తయారీకి ఉపయోగిస్తున్న తాలు కాయలు

విద్యాశాఖ గొంతులో

వెలక్కాయ్!

లాబీయింగ్.. సిఫార్సులకు చెల్లు

డీఈవో పూల్ పోస్టులకు కౌన్సెలింగ్

ఈనాడు, గుంటూరు

కౌన్సెలింగ్‌లో బదిలీ కోరుకుంటే ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడకు వెళ్లాల్సివుంటుందని కొందరు ఉపాధ్యాయులు తెలివిగా దానికి హాజరు కాలేదు. మరికొందరు వివిధ కారణాలు చూపి ఎగనామం పెట్టారు. ప్రస్తుతం వీరంతా జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) పూల్ కోటాలో ఉన్నారు. వీరికి నెలవారీ జీతాలకు ఇబ్బంది లేకుండా ఎక్కడైనా వారి సేవలను వినియోగించుకునేలా సర్దుబాటు చేసే అధికారం ఆయనకు కల్పించారు. అయితే ఆ పేరిట దుబారా

మిగతా 15లో

డుమ్మా కొడుతూ.. డమ్మీని చేస్తూ..

అన్నదాతలు సుస్థిర వ్యవసాయ చేసేలా... నాణ్యమైన ఆహార ఉత్పత్తులు సాధించేలా... గిట్టుబాటు ధరలు పొందేలా... చేయడానికి బాపట్లలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం లక్ష్యానికి సుదూరంగా.. డమ్మీగా సాగిపోతోంది. డెల్టా, సాగర్ ఆయకట్టులో ఆధునిక సేద్యం సాగేలా క్షేత్రస్థాయిలో తిరుగుతూ మెలకువలను నేర్పాల్సిన అధికారులు ఆ విధులను భారంగా భావిస్తున్నారు. వీటికి కొందరు సుదీర్ఘకాలం సెలవులు పెడుతూ డుమ్మా కొడుతుండగా మరికొందరు పలుకుబడి, రాజకీయ సిఫార్సులతో డిప్యూటేషనుపై జిల్లా కేంద్రంలో పోస్టింగ్‌లు పొందుతున్నారు. దీంతో శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు రూ.లక్షలు కేటాయిస్తున్నా నిరుపయోగమవుతున్నాయి.



రైతు శిక్షణ కేంద్రం కార్యాలయం

- విధుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం
- రూ.లక్షల నిధులు నిరుపయోగం

రైతు శిక్షణ కేంద్రం లక్ష్యం సుదూరం



ఎక్కడ ఉందో కూడా తెలుసుకోవడం గగనమేనన్నట్లుగా ఉన్న కేంద్రం

న్యూస్‌టుడే, బాపట్ల

జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ రకాల పంటల సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చి మంచి దిగుబడులు సాధించేలా ప్రోత్సహించటానికి 1971 జనవరి 31న బాపట్ల కేంద్రంగా రైతు శిక్షణ కేంద్రాన్ని ప్రభుత్వం నెలకొల్పింది. దీనికి ఓ డీడీఏ, నలుగురు ఏడీఏలు, ముగ్గురు ఏవోలు, ఒక సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు అటెండర్లు, టైపిస్టు, డ్రైవరు పోస్టులను కేటాయించారు. వీరికి జీతభత్యాల కింద ఏటా రూ.60 లక్షలను వెచ్చిస్తున్నారు. భూసార పరిరక్షణ యాజమాన్యం, సస్య రక్షణ, విత్తనోత్పత్తి, ఎరువుల వినియోగం, సేంద్రీయ సాగు, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ విధానాలతోపాటు వరి, మిర్చి, పత్తి, అపరాలు, నూనె గింజలు, మొక్కజొన్న, జొన్న సాగు, నాణ్యమైన దిగుబడుల సాధనపై అధికారులు శిక్షణ ఇవ్వాలి. డెల్టా, పల్నాడులోని

మిగతా 15లో

ఉపాధి భోక్తలపై కేసులేవీ?

కలెక్టరు ఆదేశాలు సైతం పట్టించుకోని పోలీసుశాఖ
106 మందికి ॥ కేసులతోనే సరి
ఎస్పీలకు ఫిర్యాదు చేసే యోచనలో డ్వామా అధికారులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

జిల్లాలో ఉపాధి హామీ పథకంలో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేసి అక్రమంగా నిధులు కొల్లగొట్టిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల నుంచి నిధులు తిరిగి వసూలు చేసేందుకు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశాలను సైతం పోలీసుశాఖ పట్టించుకోవటం లేదు. నెలలు గడుస్తున్నా కేసులు నమోదు చేయకపోవటంతో భోక్తలు తమను ఎవరు ఏమి చేయలేరనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు చిల్లుపెట్టిన ఉపాధి భోక్తల విషయంలో పోలీసులు తాత్సార ధోరణిని అవలంబిస్తుండటంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు జిల్లా కలెక్టరు కోన శశిధర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ద్వారా జిల్లాకు చెందిన ఇద్దరు ఎస్పీలకు ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నారు. మరో వైపు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రికవరీ చేయందే ఉపాధి హామీ పథకానికి నిధులు విడుదల చేసేది లేదని స్పష్టం చేయటంతో అక్రమార్కుల నుంచి నిధులు వసూలు చేయాలని ఒత్తిళ్లు వస్తున్నాయి. దాంతో ఆయా పోలీసు స్టేషన్ ఎస్ఐలపై కలెక్టరు, ఎస్పీలకు పరిస్థితిని చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

ఆరు నెలలకు ॥ కేసులే నమోదు

జిల్లాలో ఉపాధి హామీ పథకంలో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయటం, కూలీల పేర్లతో బోగస్ మస్తర్లు వేసి వేతనాలు పొందటం, యంత్రాలతో పనులు చేసి బిల్లులు పొందటం వంటి పనులను కొందరు ఎంపీడీవోలు, ఆ పథకం ఉద్యోగులతో పాటు తంతి తలాపా శాఖ బ్రాంచి పోస్టుమాస్టర్లు పలువురు నిధులు పొందారు. సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో బహిరంగ చర్చ పెట్టడంతో ఉద్యోగుల అవినీతి వెలుగు చూసింది. మార్చి 31 నాటికి రూ. 6,41,16,078ల నిధులు దుర్వినియోగం చేసినట్లు నిరూపణ కావటంతో వారి నుంచి నిధులు తిరిగి వసూలు చేసేందుకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోకపోవటంతో చివరికి వారిపై క్రిమినల్ కేసులు, రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించేందుకు నిర్ణయించారు. జిల్లాలో 106 మంది ఉద్యోగులపై క్రిమినల్ కేసులు, 95 మందిపై ఆర్‌ఆర్ కేసులు నమోదు చేసేందుకు ఫిబ్రవరి 26న అప్పటి జిల్లా కలెక్టరు కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరు ఆదేశాలకు అనుగుణంగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లాలోని ఆయా మండలాల పోలీసు స్టేషన్ ఎస్ఐలకు డి.ఒ. లేఖలు రాశారు. ఎక్కువ మంది ఎస్ఐలు ఉపాధి భోక్తలపై కేసులు నమోదు చేయకుండా దాటవేస్తున్నారు. కలెక్టరు ఆదేశాలను సైతం పట్టించుకోకుండా తమకు ఉద్యోగుల అవినీతికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని మెలిక పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు అధికార తెదేపాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలతో పాటు స్థానిక నాయకులు కేసులు పెట్టకుండా ఒత్తిళ్లు తీసుకురావటం కూడా పోలీసుల దాటవేత ధోరణికి కారణంగా భావిస్తున్నారు. ఎంతగా ఒత్తిళ్లు ఉన్నా అవినీతిపరులపై కేసులు నమోదు చేయాలని సాక్షాత్తు జిల్లా కలెక్టరు జారీ చేసిన ఉత్తర్వులను విస్మరించటం పోలీసు శాఖ ప్రతిష్ఠ మసక బారేలా చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి హామీ పథకం ఏపీవోలు ఎస్ఐలను కలిసి పలుసార్లు ఫిర్యాదు చేసినా ఖాతరు చేయకపోవటంతో వెనుదిరిగి వస్తున్నారు. ఎంపీడీవోలు ఇద్దరు, ఉపాధి హామీ పథకం ఏపీడీ ఒకరు, ఏపీవోలు ఇద్దరు, సాంకేతిక సహాయకులు 21, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు ఆరుగురు, కంప్యూటరు ఆపరేటర్లు 67 మంది, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు ఇద్దరు, ఇతరులు నలుగురు కలిపి మొత్తం 106 మందిపై కేసులు నమోదు చేయాలని కలెక్టరు ఉత్తర్వులు జారీ చేస్తే ఆరు నెలల వ్యవధిలో 11 మంది ఉద్యోగులపై మాత్రమే ఎస్ఐలు క్రిమినల్ కేసులు నమోదు చేయటం గమనార్హం. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుడు పులి శ్రీనివాసులు జిల్లా విజిలెన్స్ అధికారి రవికుమార్, ఏపీవోలతో సమీక్షించారు. పోలీసు శాఖ కేసులు నమోదు చేయకపోవటంతో భోక్తల నుంచి నిధులు రికవరీ చేయటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని భావించి విజిలెన్స్ అధికారి రవికుమార్ ఎస్ఐలతో మాట్లాడి కేసులు నమోదు చేసేలా చూడమని ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా కేసులు నమోదు చేయకపోతే కలెక్టరు, గ్రామీణ, అర్బన్ ఎస్పీల దృష్టికి తీసుకెళతామన్నారు. క్రిమినల్ కేసుల జాబితాలో ఉన్న 106 మంది అధికారులు, ఉద్యోగులు ఏకంగా రూ. 3,01,12,215ల అవినీతికి పాల్పడటం పరిశీలనాంశం.

ఆర్‌ఆర్ కేసుల్లోనూ జాప్యం

జిల్లాలో 95 మంది ఉద్యోగులపై రెవెన్యూ రికవరీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని కలెక్టరు ఉత్తర్వులు జారీ చేస్తే కలెక్టరు పరిధిలో ఉండే మండల తహసీల్దార్లు కూడా తాత్సారం చేస్తుండటం గమనార్హం. కంప్యూటరు ఆపరేటరు ఒకరు, ఏపీవోలు ఇద్దరు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు ఆరుగురు, సాంకేతిక సహాయకులు 21 మంది, క్షేత్ర సహాయకులు 65 మంది ఉద్యోగులకు ఆర్.ఆర్. చట్టం కింద నోటీస్‌లు జారీ చేయాలని ఆదేశించారు. ఇప్పటికి 70 మందికి తహసీల్దార్లు నోటీసులు ఇవ్వగా మరో 25 మందికి నోటీసులు ఇచ్చేందుకు జాప్యం చేస్తుండటం విమర్శలకు తావిస్తుంది. డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసులు తహసీల్దార్లను తన వద్దకు పిలిపించుకుని నోటీసులు జారీ చేయకపోతే కలెక్టరు దృష్టికి తీసుకెళతామని స్పష్టం చేయటంతో దారికొస్తున్నారు. ఆరు నెలల వ్యవధిలో రూ. 6.41 కోట్లకు రూ. 12,15,698లు మాత్రమే రికవరీ చేశారు. ఈ పథకంలో దుర్వినియోగమైన నిధులను తిరిగి వసూలు చేస్తేనే రాష్ట్రానికి నిధులు విడుదల చేస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సెప్టెంబరు మొదటి వారంలో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించనుంది. కేంద్ర బృందం వచ్చే నాటికి భోక్తల నుంచి నిధులు రాబట్టేందుకు డ్వామా అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

కలెక్టరు, ఎస్పీల దృష్టికి తీసుకెళతాం: శ్రీనివాసులు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టరు

జిల్లాలో ఉపాధి హామీలో నిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టిన 106 మంది ఉద్యోగులపై క్రిమినల్ కేసులు, మరో 95 మంది ఉద్యోగులపై ఆర్‌ఆర్ చట్టం ప్రయోగించి కేసులు నమోదు చేయాలని కలెక్టరు ఆదేశాలతో ఎస్ఐలు, తహసీల్దార్లకు లేఖలు రాశాం. పోలీసు శాఖ అధికారుల వైపు నుంచి స్పందన ఆశించిన మేరకు లేదు. కేవలం 11 మందిపైనే కేసులు పెట్టారు. మిగిలిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తేనే ప్రభుత్వ నిధులు తిరిగి వారి నుంచి వసూలు చేయగలం. తహసీల్దార్లు మరో 25 మందికి ఆర్.ఆర్. కేసులకు సంబంధించి నోటీసులు ఇవ్వాల్సి ఉంది. జిల్లా కలెక్టరు కోన శశిధర్, ఇద్దరు ఎస్పీల దృష్టికి తీసుకెళ్లి అవినీతిపరులపై చర్యలు తీసుకునేలా చూస్తాం. ప్రభుత్వ ఖజానాకు గండికొట్టిన వారి నుంచి నిధులు రాబట్టడమే లక్ష్యంగా పని చేస్తాం.

కన్నపిల్లలే గెంటేశారయ్యా..!

ఎస్పీల ఎదుట కన్నీటి పర్యంతమైన పండుటాకులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : నాడు... ఐదుగురు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు. మీకేమయ్యా దర్జాగా బతికేయవచ్చని అందరు ఆ తల్లిదండ్రులను పొగిడేస్తే ఎంతో సంతోషించాను. నేడు వృద్ధాప్యం వచ్చేసింది ముద్ద అన్నంపెట్టడానికి భారమయ్యామంటూ కట్టుబట్టలతో బయటకు గెంటేశారంటూ సోమవారం అర్బన్, రూరల్ ఎస్పీలు విజయరావు, అప్పలనాయుడు ఎదుట కన్నీళ్లపర్యంతమై తమకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదులు అందించారు.

కట్టు బట్టలతో బయట పడేశారయ్య: రత్న - మరియమ్మ, సంజీవయ్యనగర్



మాకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. 30 ఏళ్లపాటు జూట్‌మిల్లులో కూలీపనులు చేసి పిల్లలను పెంచి పెద్దచేశాం. నేడు వృద్ధాప్యం రావడంతో పనిచేయలేక పోతున్నాం. గుండె నెప్పితో బాధపడుతున్నాం. ఆ ఇంటిలో మరో కొన్ని గదులు ఉన్నాయి. పిల్లలు మమ్మల్ని చూడకపోవడంతో ఆ గదులు అద్దెకు ఇచ్చుకొని వాటితో బతుకుతామని చెపితే తామే ఆ డబ్బులు ఇచ్చి మిమ్మల్ని బాగా చూసుకుంటామన్నారు. సరే కన్నపిల్లలు కదా అని ఆ ఇంటిలోని గదులు వారికే ఇచ్చాము. నేడు మమ్మల్ని పట్టించుకోపోగా కట్టుబట్టలను బయటపడేశారు.

దిక్కున్నచోట చెప్పుకోమంటూ గెంటేశారయ్య: –ఎన్.అంజిరెడ్డి, కొత్తమల్లాయపాలెం



నేను రైతను. మాకు ఇద్దరు మగపిల్లలు. మూడు ఎకరాల పొలం ఉంది. ఒక్కో ఎకరం రూ. కోట్లు పలుకుతుంది. కుమారుల అభీష్టం మేరకు వారిద్దరికి ఒక్కో ఎకరం రాసి ఇచ్చాం. వృద్ధాప్యం మీదపడటంతో వ్యవసాయం చేయలేక పోతున్నా. మాకు అన్నంపెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారు. నేను ఉంటున్న ఇంటికి తాళం వేసి నన్ను గెంటేశారు. అదేమంటే నీకు దిక్కున్నచోట చెప్పుకోమంటున్నారు. న్యాయం చేయాలని కోరాను.

చెవిదిద్దులు అమ్ముకొని మందుబిళ్లలు కొనుక్కుంటున్నా: నాగేంద్రం, పొత్తూరు



నా భర్త పోలయ్య కూలీపనులు చేసేవారు. 35 ఏళ్ల కిందట ఆయన మృతి చెందారు. అప్పటి నుంచి కాయకష్టం చేసి పిల్లలను పెంచి పెద్దవాళ్లను చేశా. వయసు మీదపడటంతో పనులు చేయలేకపోతున్నా. బీపీ, షుగర్‌తో బాధపడుతుంటే ఇటీవల గుండె సంబంధిత వ్యాధి వచ్చేసింది. నేడు మందుబిళ్లలకు డబ్బులు లేక ఇబ్బందిపడుతున్నాను. మాకు చెందిన స్థలాన్ని అమ్ముకుందామంటే కుమారులు అమ్మనీయడం లేదు. అన్నంపెట్టక, మందుబిళ్లలు ఇవ్వకపోవడంతో ఎంతో ఇబ్బందిపడుతున్నా. నాకున్న రెండు చెవిదిద్దులు అమ్ముకొని వాటితో మందుబిళ్లలతోపాటు బియ్యం కొనుక్కొని కాలం వెళ్లదీస్తున్నా.

డెంగీతో బాలిక మృతి

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరుకు చెందిన బాలిక(10) డెంగీ వ్యాధితో మృతిచెందింది. బాలిక కుటుంబం గత కొంతకాలంగా నరసరావుపేటలో ఉంటోంది. అక్కడ బాలికకు జ్వరం రావడంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. పరీక్షల అనంతరం డెంగీ సోకినట్లు వైద్యులు నిర్ధారించి మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు సిఫార్సు చేశారు. అక్కడ బాలికకు వ్యాధితగ్గకపోవడంతో మెరుగైన చికిత్సకోసం విజయవాడ తరలించారు. గత పద్నాలుగా రోజులుగా విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం వేకువన మృతిచెందింది. బాలిక మృతదేహాన్ని స్వగ్రామం ఈపూరుకు తీసుకొచ్చారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

ఘటనపై మృతుడి తల్లిదండ్రుల అనుమానం

చీకటీగలపాలెం (వినుకొండపట్టణం): బాలికతో అసభ్యంగా ప్రవర్తించినందుకు పెద్దలు మందలిస్తారనే భయంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని చీకటీగలపాలెం ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. నరసరావుపేట రైల్వే ఎస్సై డి.వెంకటేశ్వర్లు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నూజండ్ల మండలం పువ్వాడకు చెందిన యడ్లపల్లి యోహాను, రూతమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమారుడు యడ్లపల్లి ఏసుబాబు(19) ఇంటర్ వరకు చదివాడు. అనంతరం బేల్దారి పనులకు వెళుతున్నాడు. శనివారం రాత్రి సమీపంలోని ఇంటిలో ఉన్న ఓ బాలికతో అతను అసభ్యంగా ప్రవర్తించాడు. ఇది గమనించిన బాలిక బంధువులు ఏసుబాబు ఇంటికి వచ్చి హెచ్చరించారు. ఆదివారం ఉదయం సైతం ఈ విషయమై ఇరు కుటుంబాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో బాలిక తరుపు బంధువు ఒకరు తీవ్రంగా హెచ్చరించాడు. దీంతో ఆందోళనకు గురైన ఏసుబాబు ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వచ్చి రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి నుంచి వెళ్లిన కుమారుడు ఎంతకూ తిరిగి రాకపోవటంతో తల్లిదండ్రులు, బంధువులు గాలించారు. పట్టాలపై యువకుడు మృతిచెందిన సమాచారం రైల్వే పోలీసులకు అందడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి జేబులో ఉన్న ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ నంబర్ల ఆధారంగా తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న బంధువులు మృతదేహం ఏసుబాబుదేనని గుర్తించారు. కుమారుడి మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడేంత పిరికివాడు కాదని దీనిపై తమకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. మృతదేహానికి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటన అనంతరం బాలికను ఆమె బంధువులు మరో ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.



ఏసుబాబు మృతదేహం



ఏసుబాబు (పాత చిత్రం)

బాధితులను ఆదుకునేందుకు చర్యలు

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: ఇందిరానగర్‌లో ఓ సామాజిక వర్గం చేసిన దాడిలో బాధితులైన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని డ్వామా పీడీ పులి శ్రీనివాసులు అన్నారు. ఈనెల 21న దాడికి గురైన బాధితుల తరుపున కొందరు సోమవారం గుంటూరులో కలెక్టర్‌ను కలిసి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదును అనుసరించి బాధితుల నివాస ప్రాంతాన్ని పరిశీలించాల్సిందిగా డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించిన నేపథ్యంలో ఆయన బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పీడీ మాట్లాడుతూ ఇందిరానగర్‌లోని బాధితులు చెప్పిన వివరాల ప్రకారం కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల సదుపాయం, మున్సిపాల్టీ నుంచి తాగునీటి కోసం కుళాయి ఏర్పాటు చేయిస్తామన్నారు. సమస్యలపై బాధితుల నుంచి వినతి పత్రం స్వీకరించారు. కాలనీలోని పరిస్థితులను కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు. హౌసింగ్ పీడీ ఎస్ నాగశివరావు, విద్యుత్తు శాఖ ఏడీఏ శేషగిరిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కె.వెంకటేశ్వరరావు, పీఆర్ డీఈ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసులు

కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలి

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే : నూతన ఆవిష్కరణలకు నవోదయాలు నాంది పలకాలని పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ పి.పార్వతి కోరారు. చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో మూడు రోజుల పాటు నిర్వహించిన దక్షిణ భారతదేశ ప్రాంతీయ స్థాయి కబడ్డీ, వైజ్ఞానిక ప్రదర్శన పోటీల ముగింపు కార్యక్రమంలో సోమవారం రాత్రి ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించేందుకు నిజాయతీగా కృషి చేయాలన్నారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. చదువులో, ఆటల్లో రాణించి మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు దీటుగా నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నాయన్నారు. నిర్వహించిన పోటీలతో విద్యార్థులలో జాతీయ సమైఖ్యత పెంపొందుతుందన్నారు. నవోదయ విద్యాలయ సమితి ప్రాంతీయ సహాయ సంచాలకుడు బి.ప్రభాకర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాల ద్వారా ఎంతో మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, డాక్టర్‌లు, శాస్త్రవేత్తలు రూపుదిద్దుకున్నారన్నారు. ప్రాంతీయ స్థాయి పోటీల పరిశీలకుడు గుణశేఖరన్ మాట్లాడుతూ పోటీలు విజయవంతంగా నిర్వహించిన మద్దిరాల నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయకుమారి, వైస్ ప్రిన్సిపల్ ఎన్.వీరరాఘవయ్య నవోదయ ప్రగతిని వివరించారు. అధ్యాపకులు బి.ఆదినారాయణ, బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ సుధీర్‌కుమార్, లక్ష్మణరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైజ్ఞానిక, కబడ్డీ పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు.


విద్యార్థినికి మొదటి బహుమతి అందిస్తున్న పార్వతి

జాతీయ స్థాయికి ఎంపికైన ప్రదర్శనలివే

దక్షిణ భారతదేశ నవోదయ విద్యాలయాల ప్రాంతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 6 విభాగాలలో 12 ప్రదర్శనలు కాన్పూరులో జరిగే జాతీయ స్థాయి ప్రదర్శన పోటీలకు ఎంపికయ్యాయి. సైన్స్ విభాగంలో మద్దిరాల జవహర్ నవోదయకు ప్రథమ స్థానం లభించింది. విద్యార్థిని కెఎం షిప్రా రూపొందించిన మత్తు పదార్థాల వల్ల మానవ శరీరంలో జరిగే పరిణామాలను వివరించిన తీరుకు ఈ బహుమతి దక్కింది. మైసూర్ నవోదయ విద్యార్థిని అర్జున్ ఎస్ గౌడా ద స్మార్ట్ ఐడల్ హెల్మెట్ ప్రదర్శనకు ద్వితీయ స్థానం, నల్గొండ నవోదయ విద్యార్థి బి.అరవింద్ రూపొందించిన ఆర్గానిక్ ఇన్ ఆర్గానిక్ ఫామింగ్ విత్ ఫుడ్ సెక్యూరిటీ ప్రదర్శనకు తృతీయ స్థానం దక్కింది. సోషల్ సైన్స్ విభాంగలో కొట్టాయం నవోదయ విద్యార్థిని ఎ.జాన్స్‌డ్యానియేల్ రూపొందించిన 70 ఏళ్ల స్వాతంత్ర్య సాధన ప్రదర్శనకు ప్రథమ స్థానం, షిమోగా నవోదయ విద్యార్థిని సంజన రూపొందించిన 70 ఏళ్ల స్వాతంత్ర్యానికి ద్వితీయ స్థానం, మద్దిరాల నవోదయ విద్యార్థి కె.నాగవెంకటగోపి రూపొందించిన ఆధునిక కలల భారతానికి తృతీయ స్థానం లభించాయి. గణిత విభాగంలో నార్త్ కెనరా నవోదయ విద్యార్థి రాజీవ్‌భట్టు రూపొందించిన ఆప్టిమల్‌క్యాన్స్ మాస్స్ ఇన్ హ్యూమన్‌బాడీ ప్రదర్శనకు ప్రథమ స్థానం, మద్దిరాల విద్యార్థి బాలవెంకటగణేష్ రూపొందించిన స్పేస్ మేనేజ్‌మెంట్‌కు ద్వితీయ స్థానం లభించాయి. ఎస్‌యుపీడబ్ల్యూ విభాగంలో చిత్తూరు నవోదయ విద్యార్థిని సుప్రియకు ప్రథమ, పాల్కాడ్ విద్యార్థిని ఆషాథెరిసాకు ద్వితీయ స్థానం, ఐసీటీ విభాగంలో కన్నూర్ నవోదయ విద్యార్థి విష్ణుకు ప్రథమ, విజయనగరం నవోదయ విద్యార్థి లోకేష్‌నాయుడుకు ద్వితీయ, సెమినార్ విభాగంలో మలప్పురం నవోదయ విద్యార్థిని ఆషాపాతిమాకు ప్రథమ, షిమోగా విద్యార్థి మిన్ను మనోజ్‌కు ద్వితీయ బహుమతి లభించాయి.

ఓవరాల్ ఛాంపియన్‌గా మాండ్యా క్లస్టర్

మద్దిరాల జవహర్ నవోదయలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి కబడ్డీ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా మాండ్యా క్లస్టర్ విజయం సాధించింది. రన్నర్ ఛాంపియన్‌గా శ్రీకాకుళం క్లస్టర్ గెలిచింది. కబడ్డీ పోటీలలో పాల్గొన్న 324 మంది క్రీడాకారులలో 72 మందిని కాన్పూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

ఈపూరును సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఈపూరు, న్యూస్‌టుడే: నరసరావుపేట డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ శ్యామల సోమవారం ఈపూరు సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. వివిధ గ్రామాల్లో జ్వర పీడితులు ఉండడంతో వైద్యసిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన చర్యలపై సూచనలిచ్చారు. ఈపూరులో డెంగీతో వారం వ్యవధిలో ఇద్దరు మృతిచెందిన విషయంపై వివరాలు సేకరించారు. ఈపూరులో దోమల నివారణకు మంగళవారం అబెట్‌మందును పిచికారి చేయించనున్నట్లు తెలిపారు. గ్రామంలో సర్వేచేయడానికి మూడు బృందాలను నియమించామని అవి రెండుమూడు రోజుల్లో మొత్తం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తాయన్నారు.


ఈపూరులో టైర్లలో నిల్వచేరిన నీటిని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్యామల

బాధితులకు న్యాయం చేసే వరకూ పోరాడతాం


మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

రేపల్లె, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేవరకూ తమ పార్టీ పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక నెహ్రూ బొమ్మ కూడలిలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు, వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ 145 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అగ్రిగోల్డ్ ఎనిమిది రాష్ట్రాల్లో రూ. 76 వేల కోట్లు దరావతులు సేకరిస్తే అందులో తెలుగు రాష్ట్రాల్లో రూ 35 వేల కోట్లు పైగా సేకరించిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల వద్ద అధిక వడ్డీ లభిస్తుందని దరావతులు సేకరించి నిరుద్యోగులకు అధిక కమిషన్ పొందవచ్చని ఆశలు కల్పించి మోసగించారన్నారు. వెంటనే బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు, వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి విశ్వనాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి తిరుపతి రావు, సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు జయసింహ, జంగాల అజయ్‌కుమార్, గొటుటముక్కల బాలాజీ, కన్నెగంటి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉచిత శిక్షణ

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: జిల్లాలోని నిరుద్యోగ యువతకు కంప్యూటర్ హార్డ్‌వేర్, నెట్ వర్కింగ్‌లో ఉచిత శిక్షణకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రా బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కె.సుధాకరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 11 నుంచి కొత్తపేట పాత బ్యాంక్ వీధిలోని ఆంధ్రా బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత, 19-30 వయసు ఉండాలని, 45 రోజుల శిక్షణ కాలం ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనాన్ని అందిస్తామని తెలిపారు. ఇందులో చేరేవారు 0863.2336912, 9676350350 నంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

దుబ్బలదాసుకు గిడుగు రామ్మూర్తి పురస్కారం



వినుకొండపట్టణం,న్యూస్‌టుడే: తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం అందజేసే గిడుగు రామ్మూర్తి పురస్కారానికి పట్టణానికి చెందిన సహజకవి దుబ్బల దాసు ఎంపికయ్యారు. ఈమేరకు తెలుగు భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ నుంచి ఆయనకు సమాచారం అందింది. ఈనెల 29న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పురస్కారం అందుకోనున్నారు.

తెదేపా కార్యాలయాల్లో విజయోత్సవాలు


ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు మిఠాయి తినిపిస్తున్న జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య

పట్టాభిపురం(గుంటూరు), న్యూస్‌టుడే: నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నోటికొచ్చినట్లు మాట్లాడిన జగన్‌కు జనం తమ ఓట్లతో బుద్ధి చెప్పారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయఢంకా మోగించడంతో సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికల్లో ఓటర్లు చరిత్రాత్మక, సంచలన తీర్పు ఇచ్చారన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అనారోగ్యంతో మృతి చెందితే సంప్రదాయానికి విరుద్ధంగా ఏకగ్రీవానికి సహకరించకుండా ఎన్నికల్లో పోటీ పెట్టి, శాసనసభలో భూమా నాగిరెడ్డి సంతాప తీర్మానానికి హాజరుకాని జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. గుంటూరు తూర్పు ఇన్‌ఛార్జ్ మద్దాళి గిరిధర్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శనక్కాయల అరుణ, మిర్చియార్డు వైస్ ఛైర్మన్ కొత్తూరి వెంకట్, నాయకులు భుజంగరాయలు, కంచర్ల శివరామయ్య, చిట్టాబత్తిన చిట్టిబాబు, బొబ్బిలి రామారావు, పోతురాజు ఉమాదేవి, నల్లపనేని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా మనుగడ సాగించడం కష్టం: ఎమ్మెల్సీలు డొక్కా, రామకృష్ణ

ఇకపై వైకాపా మనుగడ సాగించడం కష్టమని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, డాక్టర్ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంతో రాష్ట్ర తెదేపా కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డొక్కా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి వైకాపా మూతపడటం ఖాయమని, అందుకే మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి బృందం కొత్త పార్టీ పెట్టేందుకో, కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకో ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి, నంద్యాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పడ్డ కష్టానికి దక్కిన విజయమన్నారు. మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాసరావు, కోవెలమూడి రవీంద్ర(నాని), వట్టికూటి హర్షవర్ధన్, షేక్ లాల్‌వజీర్, దారపనేని నరేంద్ర, దామచర్ల శ్రీనివాసరావు, ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


విజయోత్సవాలు నిర్వహిస్తున్న తెదేపా నేతలు

మాచర్ల

31లోగా గ్యాస్ కనెక్షన్లు పొందాలి

రెంటచింతల, న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజనం పథకానికి వంట గ్యాస్ కనెక్షన్లు తీసుకోవటానికి 31లోగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంఈఓ గంప్రకోట వెంకటేశ్వరరావు కోరారు. సెప్టెంబరు ఒకటి నుంచి తప్పనిసరిగా గ్యాస్ పొయ్యిపైనే వంట తయారు చేయాలన్నారు. ఈనెలాఖరులోగా విద్యార్థుల సమాచారం విద్యా శాఖ నెట్‌లో నమోదు చేయాలని చెప్పారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

దుర్గి, న్యూస్‌టుడే : వర్షాలు పడటంతో మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, డీబీఎఫ్ జిల్లా నేత ప్రసాద్ అన్నారు. సోమవారం ఫిర్యాదుల దినోత్సవం పురస్కరించుకుని తహశీల్దార్ కె.శివన్నారాయణ మూర్తికి గ్రామాల్లో చర్యలు చేపట్టించాలని వినతి పత్రం అందజేశారు.

శివారు బతుకు బేజారు

మౌలిక వసతుల కరవు   అభివృద్ధి ఎండమావే



ముళ్లకంపల మధ్య నివాసాలు

మాచర్ల, న్యూస్‌టుడే

పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేశామని చెబుతున్న పాలకులు, అధికారులు శివారు కాలనీ వాసుల కష్టాలపై దృష్టి పెట్టడం లేదు. 29 వార్డుల్లో విస్తరించిన పట్టణంలో ఇటీవల శివారు కాలనీల విస్తరణ పెరిగింది. అయితే ఏళ్ల తరబడి వాటిలో ప్రగతి లేదు. చివరకు ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు వచ్చినా, హడావుడిగా రహదారులు వేశారు కానీ అధ్వానంగా ఉన్న వీటిపై దృష్టి పెట్టలేదు. 7,8 వార్డుల పరిధిలో విస్తరించిన కోడెల శివప్రసాద్ కాలనీని పరిశీలిస్తే పాలకుల నిర్లక్ష్యం కనిపిస్తుంది.



రహదారిని కప్పేసిన పిచ్చిచెట్లు

రాత్రి చీకట్లో కాదు.. పట్టపగలు అడుగులు వేయాలంటే ఆ కాలనీలో భయపడాల్సిందే. అడవిని తలపించే రీతిలో పెరిగిన ముళ్లపొదలు, వాటిమధ్య రాళ్లు పైకి తేలిన రహదారులు, వీటిపై ప్రయాణాలు అంటే ఇబ్బందులు పడాల్సిందే. పట్టపగలే విషసర్పాలు సంచరిస్తున్నాయి. కనీస మౌలిక వసతులు అందుబాటులో లేక ఇక్కడ నివాసాలు ఉంటున్నవారు ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. ఇక్కడ నివాసాలను పరిశీలిస్తే అక్కడక్కడ విసిరేసినట్లు ఉంటున్నాయి. రాత్రి వేళ అత్యవసరమైతే ఆటోలు కూడా రావు. మనిషిని దూరంగా ఉన్న రహదారి వరకు మోసుకు రావాల్సిందే. అత్యంత ప్రమాదకరంగా రాళ్లతో ఉన్న రహదారులపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది.

ఉప ప్రణాళికలో ఎందుకు ప్రతిపాదించలేదో?

ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పట్టణానికి రూ.4 కోట్ల వరకు వచ్చాయి. వీటితో పట్టణంలో పలుచోట్ల రహదారులు వేశారు. ఒక మాదిరిగా ఉన్న సిమెంటు రహదారులపై ఉప ప్రణాళిక నిధులతో రహదారులు వేశారు. 7వ వార్డులో ఒకటి, రెండు రోడ్లు రోప్‌లైన్ కాలనీలో వేశారు. కోడెల శివప్రసాద్ కాలనీలో నిర్లక్ష్యం చూపారు. ప్రస్తుతం జనం నివాసం ఉంటున్న చోట ఒకటి, రెండు రహదారులు వేసినా కొంతవరకు ప్రయోజనం ఉండేది. ఇక్కడ నివాసాలు ఉంటున్న వారిలో ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు. మరి పాలకులు వీరి విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చూపించారో వారికే తెలియాలి. కనీసం ఈ సారి వచ్చే ఉప ప్రణాళిక నిధుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ప్రజావాణికి 5 అర్జీలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 4 అర్జీలు అందినట్లు తహశీల్దార్ మువ్వా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు మంజూరు కోరుతూ 2, గృహ నిర్మాణ అనుమతులు కోరుతూ 1, పట్టాదారు పాసు పుస్తకానికి 1, భూ సర్వేకు 1 చొప్పున అర్జీలు అందినట్లు చెప్పారు. మీ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అర్జీ రూపంలో ఇస్తే వాటి పరిష్కారం నిర్ణీత సమయంలోనే పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామానాయక్, ఈవో ఆర్డీ సుగుణ, డిప్యూటీ తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, పంచాయతీరాజ్ ఏఈఈ పాశం శ్రీనివాసరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్, మండల వ్యవసాయ శాఖ



అర్జీ స్వీకరిస్తున్న తహశీల్దార్ వెంకటేశ్వరరావు

అధికారి కట్టా లక్ష్మారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగ శ్రీనివాస్, విద్యుత్తు శాఖ ఏఈ వీరాంజనేయులు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మనోహర్, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు జ్ఞానసలోమిని, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సమష్టి కృషితో ఉత్తమ ఫలితాలు



ట్యాబ్ అందజేస్తున్న ఎంఈవో రామకృష్ణారావు

దుర్గి, న్యూస్‌టుడే : విద్యార్థులు, ఉపాధ్యాయులు సమష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలలకు మంచి పేరు తీసుకు రావాలని ఎంఈవో, సత్తెనపల్లి ఉప విద్యాశాఖ అధికారి జి.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో గత సంవత్సరం ప్రతిభ అవార్డు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. దుర్గి, ఓబులేసుపల్లె విద్యార్థులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో ఏఎంవో ఎం.వెంకయ్య, పాఠశాల ప్రిన్సిపల్ తులసీ జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై అవగాహన అవసరం

రెంటచింతల, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ హనూస్ అకాడమీ ఆఫ్ ఇంగ్లిష్ కళాశాల డైరెక్టరు గంగవరపు హనుమంతరావు కోరారు. సోమవారం స్థానిక గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంగ్లభాషపై పట్టు రావాలంటే ప్రతి ఒక్కరూ పదసంబంధ, వ్యాకరణంపై తర్ఫీదు పొందాలన్నారు. అవి నేర్చుకోవడానికి సులువైన పద్ధతులు వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.మోహన్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్లం నేర్చుకోవాల్సిందేనన్నారు. హనుమంతరావు రచించిన పుస్తకాన్ని మోహన్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులందరూ హనుమంతరావును ఘనంగా సన్మానించారు.



హనుమంతరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రెంటచింతల జడ్పీటీసీ సభ్యునిపై కేసు నమోదు

రెంటచింతల, న్యూస్‌టుడే : గణపతి విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఆదివారం రాత్రి రెంటచింతల బస్టాండు పరిసరాలలో ట్రాఫిక్ విధులలో ఉన్న కానిస్టేబుల్ గొట్టిపాటి కిరణ్ విధులకు ఆటంకం కలిగించినందుకు పలువురు వైకాపా కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఘటనా వివరాలిలా ఉన్నాయి. రెంటచింతల జడ్పీటీసీ సభ్యుడు నవులూరి భాస్కరరెడ్డి (వైకాపా) ఆధ్వర్యంలో విగ్రహ నిమజ్జనం కోసం రెంటాల నుంచి రెంటచింతలకు గణపతి విగ్రహంతో ప్రదర్శనగా వచ్చారు. వైకాపా జెండాలు కనిపించటంతో పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విధులలో ఉన్న కానిస్టేబుల్ కిరణ్‌ను అడ్డగించటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

లక్ష్యంతో ముందుకు వెళ్లాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మాచర్ల, న్యూస్‌టుడే : డిగ్రీ విద్యార్థులు లక్ష్యంతో ముందకు వెళ్లాలని న్యూటన్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ జున్నా శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ, పీజీ కళాశాల నూతన విద్యార్థుల ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. నరిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో చదువుతో పాటు, ఏదో ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటేనే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కళాశాల నిర్వాహకులు సాయి మార్కోండారెడ్డి మాట్లాడుతూ విద్యాపరంగా పల్నాడు ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోందని, డిగ్రీ చదువుతో పాటు, ఇతర నైపుణ్య శిక్షణపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

వీఆర్‌ఏల వేతనాల పెంపునకు దీక్ష

వెల్దుర్తి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పని చేస్తున్న 26,700 మంది గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాల పెంపునకు నిత్యం కృషి చేస్తున్నామని, కానీ రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని వీఆర్‌ఏల సంఘం ఉపాధ్యక్షుడు దాసరి పొలేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలకు వేతనాలు 2014 ఫిబ్రవరి వరకు 010 పద్దు ద్వారా చెల్లించిందని, అనంతరం ఆ పద్దును రద్దు చేసి బడ్జెట్ కంట్రోల్ పెట్టిందని, దీని వల్ల నెలనెలా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయం చేస్తూ అక్కడి ప్రభుత్వం అనుసరించిన పద్ధతిలోనే ఇక్కడ వేతనాలు పెంపు తదితర సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ అగస్టు 30న గుంటూరులో రిలే నిరాహార దీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. గుంటూరు జిల్లా కమిటీ అధ్యక్షుడు పాతూరి ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి గుంటూరు రోశయ్య, ఉపాధ్యక్షులు కె.సంగయ్య, దాసరి పొలేష్, సహాయ కార్యదర్శి కాసాని వెంకటరత్నం, జిల్లా గౌరవ అధ్యక్షుడు కాకుమాను నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముక్త్యాలరాజా 45వ వర్ధంతి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : రాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ ముక్త్యాలరాజా 45వ వర్ధంతి విజయపురిసౌత్‌లోని డ్యాం ముఖద్వారం వద్ద గల పార్కులో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేసీపీ సిమెంటు కర్మాగార జనరల్ మేనేజరు, పీవీపీఎస్ చౌదరి ముక్త్యాలరాజా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముక్త్యాలరాజా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూలపురుషుడని, ఆయన కృషి లేకుంటే ప్రాజెక్టు నిర్మితమయ్యేది కాదన్నారు. ఆయన కృషితో నిర్మించిన మహాసాగరం వల్ల గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. కేసీపీ సిమెంటు కర్మాగార ఉద్యోగులు ముక్త్యాల రాజా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అలర్పించారు. కార్యక్రమంలో కేసీపీ సిమెంటు కర్మాగార అధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మాచర్ల, న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్‌కు చెందిన చీదెళ్ల వెంకటనారాయణ వివాహ మహోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీవాసవీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ సభ్యులు వెంకటనారాయణ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో డా.రామచంద్రారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, నరేంద్ర, సుబ్బారావు, పుల్లారావు, నాగేశ్వరరావు, అంజిరెడ్డి, పందిరి శ్రీశైలం పాల్గొన్నారు.

మాచర్ల

సాగర్ నీటిమట్టం 500.10 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 500.10 అడుగులకు చేరింది. ఇది 115.46 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 400 క్యూసెక్కులు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 749 క్యూసెక్కులు వస్తోంది. శ్రీశైలం నీటిమట్టం 783.50 అడుగులకు పెరిగింది. ఇది 21.64 టీఎంసీలకు సమానం. జూరాల, రోజా నుంచి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచింది.

నడక కూడా

నరకయాతనే

అధ్వానంగా రహదారులు | వర్షాలకు పడ్డ గోతులు



రెంటచింతల ఆంతోని కాలనీవీధిలో...

రెంటచింతల, న్యూస్‌టుడే

కొద్దిరోజులుగా వర్షాలు పడటంతో మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. మేజరు పంచాయతీ రెంటచింతల ఆంతోని కాలనీ రెండు వీధిలో మురికి కాల్వపై వంతెన నిర్మించలేదు. దీంతో అక్కడ నీరు చేరి మురికిగుంటగా మారింది. దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. పలుసార్లు పంచాయతీ అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లినా ఆలకించలేదు. బస్టాండు కూడలిలో మూత్ర విసర్జనకు ప్రత్యేక సౌకర్యం లేక రెండు చర్చిల మధ్య బాటనే అందుకు వినియోగిస్తున్నారు. ఆ వీధిలో నడవాలంటే సాహసం చేయాల్సిందే. రేగులమాన్యం మురికి కాల్వలో చెట్లు పెరిగి నీరు పారేందుకు అవకాశం లేదు. ఆంజనేయమాన్యంలో వీధుల వెంటే ఎరువు దిబ్బలు వేయటం వల్ల పారిశుద్ధ్య సమస్యలు పెరుగుతున్నాయి. రైలుపేటలో మరుగుదొడ్ల సౌకర్యం లేక రెంటాల రహదారి, రైలు పట్టాలనే బహిర్భూమిగా వినియోగిస్తున్నారు. మిట్టగుడిపాడు పల్లెలోనికి వెళ్లేందుకు మూడు రహదారులున్నాయి. పాదచారులు నడవాలన్నా సాహసం చేయాల్సిందే. బజార్ల వెంట గోతుల పడ్డాయి. నీరు నిల్వ చేరి చిన్న చెరువుగా మారాయి. మంచికల్లులో రూ.1.15 కోట్లతో అంతర్గతంగా సిమెంటు రహదారి నిర్మిస్తున్నారు. రెండు వైపుల కాల్వల నిర్మాణం చేశారు. రహదారి పనులు జరగటంలో జాప్యం జరిగి ద్విచక్ర వాహనాల నుంచి జారిపడే పరిస్థితి నెలకొంది. పాలువాయి గేటు ప్రధాన రహదారి, పాలువాయి ఎస్సీ కాలనీ, తుమృకోట బ్రహ్మంగారి బజారు, మసీదు వీధి, పశర్లపాడు, జెట్టిపాలెం, మల్లవరంలో పలు వీధులు మురికి గుంటలుగా మారాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.



చిన్న చెరువులా మారిన మిట్టగుడిపాడు రహదారి



మంచికల్లులో బురదమయంగా ప్రధాన రహదారి

తెదేపా నేతల సంబరాలు



కారంపూడి : వేడుకలు నిర్వహిస్తున్న తెదేపా కార్యకర్తలు

కారంపూడి, న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయంతో మండలంలో ఆ పార్టీ కార్యకర్తలు వేడుకలు చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. గ్రామంలో వీధివీధినా ర్యాలీ నిర్వహించారు. మండలంలోని చింతపల్లి, ఒప్పిచర్ల, పేటసన్నెగండ్ల గ్రామాలలో పార్టీ కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేకేలు కోసి పంచారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాము, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు చొప్పవరపు రత్తయ్య, పల్లెపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాచర్ల : మిఠాయిలు తినిపించుకుంటూ..

మాచర్ల : నంద్యాల ఉప ఎన్నికలలో తెదేపా విజయం సాధించిన నేపథ్యంలో మాచర్ల పట్టణంతో పాటు, పరిసర గ్రామాల్లో తెదేపా నేతలు సంబరాలు చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రహదారిపై విజయోత్సవ ప్రదర్శన నిర్వహించారు. బాణాసంచా కాల్చి అభినందనలు తెలిపారు.

శిరిగిరిపాడు (వెల్దుర్తి) : నంద్యాలలో తెదేపా విజయంతో స్థానికంగా ఆ పార్టీ శ్రేణులలో ఆనందం వెల్లి విరిసింది. మండలంలోని శిరిగిరిపాడులో కార్యకర్తలు ఆనందంతో సంబరాలు చేశారు. పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి మాట్లాడారు. నేతలు దిరిశినాల శ్రీనివాసరెడ్డి, యాకోబు, పులుసు శివారెడ్డి, లక్ష్మినాయక్, సూదుల మల్లయ్య, దేశం శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెల్దుర్తి మండల నేతల ఆనందం

'తెదేపా విజయానికి అభివృద్ధే దోహదం'

రెంటచింతల, న్యూస్‌టుడే : నంద్యాల శాసనసభ్యునిగా తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు తెదేపా చేపట్టిన అభివృద్ధి పనులే దోహద పడ్డాయని తెదేపా మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. మండల ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డితో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు అభివృద్ధి చేస్తున్న పార్టీకే పట్టం కడతారని పలు సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటన నంద్యాల గెలుపుతో రుజువైందన్నారు. కాకినాడ గెలుపు కూడా తెదేపాదేనన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇప్పటికైనా ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి తగు సూచనలు చేసి ప్రజల మన్నలను పొందాలని చెప్పారు. సమావేశంలో తులశ్యానాయక్, మల్లయ్య, రామకృష్ణ, గోవర్ధన్, నరసింహారావు, బాలునాయక్, నర్సిరెడ్డి, పున్నారావు, మాధవరావు, మన్నెం వెంకటరెడ్డి, నారపరెడ్డి బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానంపై కరపత్రం విడుదల



కరపత్రం విడుదల చేస్తున్న ఉప తహశీల్దార్ తులసీరామ్

దుర్గి,న్యూస్‌టుడే : ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సీపీఎస్ కొత్త సంక్షేమ విధానం, కొత్త పెన్షన్ విధానం రద్దు కోరుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మంగళవారం కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా నేత కె.గంగాధరబాబు పిలుపునిచ్చారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉప తహశీల్దార్ తులసీరామ్ చేతుల మీదుగా పలువురు ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, కరపత్రాలు విడుదల చేశారు. మండల అధ్యక్ష కార్యదర్శులు యర్రం ఏడుకొండలు, కొమ్ము నాగరాజు, నభి, గోవిందరావు, పలువురు వీఆర్‌వోలు పాల్గొన్నారు.

దుర్గి : ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సీపీఎస్ కొత్త సంక్షేమ విధానం, కొత్త పెన్షన్ విధానం రద్దు కోరుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మంగళవారం కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా నేత కె.గంగాధరబాబు పిలుపునిచ్చారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉప తహశీల్దార్ తులసీరామ్ చేతుల మీదుగా పలువురు ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, కరపత్రాలు విడుదల చేశారు. మండల అధ్యక్ష కార్యదర్శులు యర్రం ఏడుకొండలు, కొమ్ము నాగరాజు, నభి, గోవిందరావు, పలువురు వీఆర్‌వోలు పాల్గొన్నారు.



చిన్నకాన్వెంట్ పక్కవీధిలో..



పాతూరు బురుజు సెంటర్ వద్ద శాకంబరి అలంకారంలో వినాయకుడు



శివలింగం రూపంలో వినాయకుడు

వీధి వీధిలో సందడే

వినాయకునికి ఘన పూజలు | యువత కేరింతలు

మాచర్ల, న్యూస్‌టుడే : గణపతి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా రోజుకో అలంకారంలో వినాయకుడు పూజలందుకుంటున్నాడు. నవరాత్రుల్లో 4వ రోజు అయిన సోమవారం మాచర్ల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విగ్రహాలను అలంకరించారు. వివిధ రూపాలలో వినాయకుడు దర్శనమిచ్చాడు.



చెన్నకేశవ దేవాలయం ముందు ప్రత్యేక అలంకారంలో వినాయకుడు



పలకలతో అలంకరించిన 25వ వార్డు సేవాసమితి

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 82978 57458.

EDUCATION

SCHOOLS & COLLEGES

BHMS Management Seat in Karnataka Top Homeopathy College in Dharwad 15L Pkg. Last 2Seats. Ph: 9642197334

FINANCIAL SERVICES

SHARES

షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్ & ఫండమెంటల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యూలర్/సండే బ్యాచ్) ఫ్యాకల్టి బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్ Gnt ✆ 98851 35323

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

MARRIAGE SERVICES

కొండా మ్యారేజెస్, NRI, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌లకు ప్రత్యేకత, కుబేరా టవర్స్ 15/1, అరండల్‌పేట గుంటూరు, కొండా కోటిరెడ్డి MA ఫిలాసఫి, 94416 61279.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

Ready to occupy 3BHK flats with north and south facings pattabhipuram 1st lane Guntur. ✆ 84979 11123, 99855 11472.

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గ్రేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

HOUSE FOR SALE

గుంటూరు 2/5 అరండల్‌పేట D.No: 6-2-99, దక్షిణం ఫేసింగ్, 116 చ॥గల బిల్డింగ్ అమ్మకానికి కలదు. ✆ 98496 15758.

LAND FOR SALE

వరి పండు మాగాణి పొలాలు - చీరాలలో 6 ఎకరాలు తారురోడ్డు ప్రక్కన అమ్మకమునకు కలదు. & తెనాలి దగ్గర మండూరు గ్రామములో 2 ఎకరములు అమ్మకమునకు కలదు. Contact Ph: 9490776553, 9437189609.

PLOT FOR SALE

Chilakaluripet, 9th lane, Pandaripuram, East n West Facing, 145.2 sqrydrs, site for sale. Property tax n power bills regular pay. Ph: 84640 86844, 88977 61287.

అమరావతి రాజధానిలోని 29 గ్రామాలల్లో CRDA పర్మిషన్ పొందిన ప్లాట్స్ అమ్మకంనకు కలవు. 98661 06477.

CONSULTANCY

గుంటూరులో ఇళ్ళు/షాపులు/ఆఫీసులు/ బ్యాచిలర్ రూమ్స్/హాస్టల్స్/అపార్టుమెంట్స్ అద్దెకు ఇవ్వాలన్నా/కావాలన్నా & అమ్మాలన్నా/కొనాలన్నా సంప్ర: 88857 77631, 80745 47520.

TO-LET

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 13/1 డోర్‌నెం: 6-13-34 నందు గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఆఫీస్ లేదా షాపుకి అద్దెకు ఇవ్వబడును. (మెయిన్ రోడ్డుకి దగ్గరగా) 89787 94434.

JOBS

Customer Care Jobs in Call Centers Q. Int-PG, Age 19-30, G: M/F, Lang Eng, Hin, Tel, Sal+Inc. 9800/-(pm). ✆ 97040 96122

Wanted for Fast Growing Maharashtra based organic Agro Chemicals company needs Dynamic candidates for Marketing Products in Andhrapradesh Post: Area Manager, Sales Officer, Sales Representative Qualification: Agri Diploma or B.Sc. Agri with Experience. Contact: 9689908436 Email: kploffice@gmail.com web site: www.krushitek.com

Hurry Up!! Earn min Rs. 10,000/- with No Target Jobs in Reliance Nippon Life Insuracne, Elite CDA, Requires only Females for Telecaller, Tele Team Leader, Sales Officer, Admin & Receptionist, No Education Bar, Freshers are Welcome. Part Time Job also Available. Walk-in Toady & Tomorrow @ Brodipet, Guntur. 10am - 4pm. 9866494459/ 7993987789

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ప్రముఖ ట్రావెల్స్‌లో కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన Telecallers ఇంగ్లీషు, హింది, తెలుగు, కన్నడ, తమిళం తెలిసిన వారికి ప్రాధాన్యత. ✆ 92465 50000, 98850 64732

వాటర్ హీటర్స్, మిక్సీలు, గ్రైండర్లు, ఎలక్ట్రిక్ సామానులు రిపేరింగు చేయుటకు మెకానిక్స్ కావలెను. శ్రీలక్ష్మీ ఎంటర్ ప్రైజస్, స్టేషన్‌రోడ్, గుంటూరు. 81067 67675

శ్రీదేవి లేడీస్ హాస్టల్, బ్రాడిపేట 6/9 గుంటూరు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల లేడి రిసెప్షనిస్ట్ కం అకౌంటెంట్ కావలెను. 94402 57700.

కృష్ణ కుమార్ అగ్రో ప్రోడక్ట్సు బొంతపాడు, డొంకరోడ్‌లోని డాల్‌మిల్ మిషనరీ ఆపరేటర్ (డిప్లమో+ఇంటర్) అకౌంటెంట్స్-2 కావలెను. 98491 35609.

Front ఆఫీసులో పనిచేయుటకు టెలిమార్కెటింగ్ చేయుటకు Females కావలెను. ఆకర్షణీయమైన జీతం: 77999 99569, 77999 99193.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

ప్రముఖ సంస్థనందు పర్మినెంట్‌గా Job చేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అర్హతగల యువకులు కావలెను. బేసిక్ ఇన్‌కమ్ 8 వేలు, శిక్షణ తరువాత 25 వేలు సంపాదన+ బైక్+ ఫుడ్+ రూమ్ సదుపాయం. సం॥ సెల్: 9000449325.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

రైతు & రైతుబిడ్డలకు మాత్రమే తమ ఊరిలోనే ఉంటూ WHO సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్‌బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత: 8వ తరగతి ఆపైన, జీతం: 8 నుండి 16 వేలు + T.A 90003 98053, 98857 10105.

గుంటూరు, మంగళగిరి, చిలకలూరిపేట, మాచర్లలలో గోదావరి 2 వీలర్ ఫైనాన్స్ కంపెనీ కొరకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont. Cell: 77998 24333.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 7396608891.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont:7893866238

గుంటూరులోని ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (డేటాఎంట్రీ తెలుగు, హింది, ఇంగ్లీష్ వచ్చి ఉండవలెను) ప్రైమరీ క్లాసులకు తెలుగుటీచర్, 6th to 10th క్లాసులకు Maths, P.S & N.S, Social టీచర్లు కావలెను. Cont: 83320 45297.

మంగళగిరి దగ్గర, కాజా ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్- 6 No's కావలెను. జీతం: 9,500/- ✆ 91331 51118.

గుంటూరులోని ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు బస్‌క్లీనర్లు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: 0863-2359755, 83320 45297.

Male Hostel Incharges మరియు Asst Hostel Incharges కావలెను. Salary: 6000/- to 10000/- plus Food and Accomidation కల్పించబడును. Age: 23plus Master Minds 3/11 Brodipeta, Guntur. Cell: 94949 15576.

Civil Works Supervisors కావలెను. Building Construction నందు అనుభవం కలిగి ఉండవలెను. Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 92487 33306.

కార్పెంటర్‌లు ప్లంబర్‌లు కావలెను. Timings 9AM to 7PM work place Guntur Salary: upto 15000/- Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 80085 50165.

Computer Operators కావలెను. with Good Typing Speed and M.S office knowledge is must, Master Minds 3/11, Brodipeta, Guntur. Cell: 89775 05153.

Video Graphers కావలెను. Working place Guntur Master Minds 3/11, Brodipeta. Guntur Cell: 89775 05153.

జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కార్యనిర్వాహకులు (స్కూల్స్ విజిట్)గా చేయుటకు M/F మరియు టీచర్స్ కావలెను. సమతా హింది ప్రచార విభాగ్, ✆ 94406 60126, 0866- 2436566.

SSC/ఇంటర్(పాస్/ఫెయిల్) ఐన 18 మంది (స్త్రీ/పు) మా సంస్థలో ఉద్యోగాలు కలవు. జీతం: 9000/- + బోనస్ + ఫ్రీరూమ్. 29 సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్, 14/3 అరండల్‌పేట, గుంటూరు. 90006 86861.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17-25 సం.లు Call: 09632199883

గుంటూర్‌లోని హాస్పిటల్‌లో పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్ర: 9391733733, 08632336668

మా బ్రాంచి నందు P/F కొత్తవారికి అవకాశాలు కలవు. ఈ అవకాశం మీ జీవితాన్ని మారుస్తుంది. అర్హత: ఏదైనా డిగ్రీ, వయస్సు: 20+ 96664 49492, 94404 20074.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, అసిస్టెంట్స్ కావలెను. జీతం: 17,000+ OT కలదు. రూం.+భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు, 8 వేలు, తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. Cont: 7093886898.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, ఇన్‌చార్జీలు కావలెను. జీతం: 17,000+ OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 81253 05238, 98661 87561.

పాతగుంటూరు లేడీ టీచర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం Cell: 94902 99005.

ఇంటర్‌నెట్‌లో పనిచేయుటకు P/F టైమ్ గుంటూరులోని వారికి మాత్రమే ప్రాధాన్యత Cell: 81212 01212.

గుంటూరులోని MNC సంస్థలో పనిచేయుటకు 35+ టైపింగ్ స్పీడు ఉన్నవాళ్ళు M/F కావలెను. లక్ష్మీపురం 4/2 వ లైను Cell: 94945 40707.

పార్ట్ / ఫుల్‌టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్‌చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు) ✆ 8142004925, 7799899869.

రింగ్‌రోడ్డు నవభారత్‌నగర్ 3వ లైను ప్రభాత సింధూరి ప్రత్యేక పాఠశాల (దివ్యాంగులు) టాటామ్యాజిక్ స్కూల్ వ్యాన్ నడుపుటకు అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. జీతం: 9వేలు, టైమ్: 8A.M-6P.M ✆ 94417 62006.

ప్రముఖ మ్యారేజ్‌బ్యూరో నందు ఆఫీస్ స్టాఫ్ మరియు మండలాల వారిగా పనిచేయుటకు మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారు Pro's (M/F)గా కావలెను. ✆ 83330 55051, 91608 03575.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+ భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్ర: 8125286478, 7842422290.

TOURS & TRAVELS

కావేరి పుష్కర యాత్ర ది.20/9/17, 4రో॥ 12 క్షే॥ A.C బస్సు 4,500/- N/A.C బస్సు 3,500/- రూ. 1 పూ॥భో॥, 2 పూ॥ టిఫిన్ (కాణిపాకం, శ్రీరంగం, చిదంబరం మొ॥) ✆ 94917 28869.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఉద్యోగోన్నతితో మరింత బాధ్యతగా సేవలందించండి

అర్బన్, రూరల్ ఎస్పీలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : జిల్లాలో హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగోన్నతుల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కల ఎట్టకేలకు నెరవేరింది. గుంటూరు అర్బన్, గుంటూరు రూరల్ పరిధిలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుళ్లు తమకు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా ఉద్యోగోన్నతి కల్పించాలని సంవత్సరాలుగా ఆ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఈక్రమంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, అర్బన్ ఎస్పీ విజయరావులు అర్హులైన హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా ఉద్యోగోన్నతి కల్పించాలని యోచించారు. జిల్లాలోని ఖాళీల ఆధారంగా సీనియార్టీ ప్రకారం అర్హులకు ఏఎస్సైలుగా ఉద్యోగోన్నతికి జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో జిల్లాలోని 34 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ సోమవారం ఎస్పీ అప్పలనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో గుంటూరు అర్బన్ పరిధిలో 15 మంది, రూరల్ పరిధిలో 19 మంది ఉన్నారు. పోలీసు అసోసియేషన్ నాయకులు దళవాయి సుబ్రమణ్యం, జేవీ, చందుపూర్ణచంద్రరావులు, ఉద్యోగోన్నతి పొందిన ఏఎస్సైలు సోమవారం అర్బన్, రూరల్ ఎస్పీలను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీలు మాట్లాడుతూ హెచ్‌సీ నుంచి ఏఎస్సైలుగా ఉద్యోగోన్నతి పొందడంతో మరింత బాధ్యతగా ప్రజలకు సేవలందించాలన్నారు.



ఉద్యోగోన్నతి పొందిన ఏఎస్సైలను అభినందిస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

చిన్న పిల్లల విభాగం ఆధునికీకరణకు నాట్కో ట్రస్టు చేయూత

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రి చిన్న పిల్లల విభాగం ఆధునికీకరణకు నాట్కో ట్రస్టు పూర్తి చేయూత ఇస్తుంది. ఇప్పటికే 30 పడకలతో వార్డును నిర్మించారు. అత్యాధునిక వెంటిలేటర్లు, వార్మర్లు, ఫొటోథెరపి యూనిట్లను సరఫరా చేశారు. దీనివల్ల చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పడ్డాయి. శిశు మరణాలను గణనీయంగా తగ్గించగలిగారు.. ఇందుకోసం సుమారు రూ.2 కోట్లు వ్యయం చేశారు. తాజాగా పురాతనమైన వార్డును నవీకరించే పనులను ప్రారంభించారు. ఇవి తుది దశకు చేరుకున్నాయి. నాలుగు జిల్లాల నుంచి వచ్చే పిల్లలకు ఆధునిక వైద్యం అందేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు వైద్య పరికరాలను అందజేస్తున్నారు. నాట్కో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నన్నపనేని వెంకయ్య చౌదరి, ఆ సంస్థ కార్పొరేటు వ్యవహారాల ప్రతినిధి సదాశివరావు సోమవారం ఆ విభాగంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వచ్చే నెల రెండో వారానికి పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రాజునాయుడు మాట్లాడుతూ పెరుగుతున్న రోగుల అవసరాల దృష్ట్యా మరికొన్ని వార్మర్లు, ఫొటోథెరపీ యూనిట్లు సరఫరా చేయాలని వారిని కోరారు. అదేవిధంగా ఎన్ఐసీయూను కూడా ఆధునీకరించాలని కోరారు. ఆయనతోపాటు ఆ విభాగం అధిపతి రాజు, ఈఈ అశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.



చిన్నపిల్లల విభాగాన్ని పరిశీలిస్తున్న నన్నపనేని వెంకయ్య చౌదరి, సదాశివరావు తదితరులు

'అక్రమ సంపాదనంతా వెదజల్లి గెలుపు'

మల్లికార్జునపేట, న్యూస్‌టుడే: అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, అక్రమ సంపాదనంతా వెదజల్లి ఉప ఎన్నికల్లో తెదేపా గెలుపుసాధించిందే తప్ప ప్రజాభిమానంతో కాదనే విషయాన్ని తెదేపా నేతలు గమనించాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. అరండల్‌పేటలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై బ్లాక్‌మెయిల్, బెదిరింపులతో ప్రజలను వేధింపులకు గురిచేసి గెలిచారని, తెదేపా అభివృద్ధి, ముఖ్యమంత్రిపై ఉన్న నమ్మకంతోనో గెలవలేదని గ్రహించాలన్నారు. నమ్మిన సిద్ధాంతాలతో ప్రజాభీష్టం మేరకు ముందుకు సాగుతున్న పార్టీ అధినేత జగన్.. ఎమ్మెల్సీ చక్రపాణిరెడ్డి చేత రాజీనామా చేయించిన తర్వాత పార్టీలోకి చేర్చుకున్నామనే విషయాన్ని గుర్తు చేశారు. వైకాపా గుర్తుపై గెలిచి రాజీనామాలు చేయకుండా తెదేపాలో ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా కొనసాగుతున్న వారిచే రాజీనామాలు చేయించే దమ్ముందా అన్న జగన్ సవాల్‌ను స్వీకరిస్తారా.. అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు మాట్లాడుతూ పింఛన్లు తీసేసి, రేషన్ కార్డులు తొలగిస్తామని, పెట్టుకున్న గృహరుణాలను అడ్డుకుంటామని.. ఇలా అనేక రకాలుగా బెదిరించి నంద్యాల ఉప ఎన్నికల్లో గెలిచారే తప్ప ప్రజల మద్దతుతో కాదన్నారు. సమావేశంలో వైకాపా నాయకులు ఈచంపాటి వెంకటకృష్ణ, పానుగంటి చైతన్య, వెంకటేశ్వరరెడ్డి, జి.విక్టర్‌బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ - 144, చికెన్ స్కిన్‌లెస్ - 170.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 94, 102, 113, చికెన్ విత్ స్కిన్- 182, చికెన్ స్కిన్‌లెస్- 192.

నెక్ కోడిగ్రుడ్ల ధర

విజయవాడ జోన్
రైతు ధర రూ. 3.59 పై॥.
నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

అందిపుచ్చుకుంటే కార్పొరేట్ వైద్యం



రూ.1200తో ఖరీదైన వైద్య సేవలు

ఆరోగ్య రక్ష పథకంతో భరోసా

డిసెంబరు 31 వరకు నమోదుకు అవకాశం



ఆరోగ్య రక్ష కార్డు

న్యూస్‌టుడే, నూజండ్ల

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు బాసటగా నిలుస్తున్నాయి. ఆరోగ్య రక్ష పథకం ప్రజలకు వరంగా మారనుంది. ఒక వ్యక్తి ఏడాదికి రూ.1200 చెల్లిస్తే కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.2లక్షల విలువైన వైద్య సేవలు అందుతాయి. ఈ పథకంలో సుమారు 138 రకాల వ్యాధులకు ఏడాది కాల వ్యవధిలో ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని ప్రభుత్వం పేర్కొంది. ప్రచారం కొరవడటంతో చాలామంది ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం ఆరోగ్య రక్ష పథకాన్ని ప్రారంభించింది. ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్యోగుల సంరక్షణ, పాత్రికేయుల ఆరోగ్య సంరక్షణ పథకాల్లో లబ్ధిపొందని వారు ఇందులో చేరడానికి అర్హులు. పథకంలో చేరేందుకు గత ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు విధించింది. ప్రజాసాధికార సర్వేలో పేర్లు నమోదవ్వకపోవడం, తెల్లకార్డుదారులు ఈ పథకానికి అనర్హులు అని ప్రకటించడంతో సభ్యత్వం మందకొడిగా సాగింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ ఆరో తేదీ వరకు గడువు పొడిగించారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్యరక్ష పథకాన్ని ప్రారంభించి వైద్య సేవలు అందిస్తున్నారు. పథకంలో చేరేందుకు ప్రజలు ఆసక్తి చూపడంతో ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ వరకు గడువు పొడిగించారు. ప్రభుత్వం ఆరోగ్యరక్ష పథకంపై పెద్దగా ప్రచారం నిర్వహించకపోవడంతో చాలామంది సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 6264 కుటుంబాలు, 12660 మంది మాత్రమే సభ్యులుగా చేరారు.

మీసేవలో నమోదు చేసుకోవచ్చు



ఆరోగ్య రక్ష పథకంలో ఏడాదికి రూ. 1200 చెల్లిస్తే కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందవచ్చు. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ వరకు గడువు ఉంది. మీసేవ కేంద్రాలలో నగదు చెల్లించి పథకంలో నమోదు చేసుకోవచ్చు. ఆరోగ్యరక్ష పథకంపై మరిన్ని వివరాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆరోగ్య మిత్రను సంప్రదించవచ్చు. **-కల్యాణ చక్రవర్తి, వైద్యాధికారి, నూజండ్ల**

ప్రచారం కల్పిస్తున్నాం



ఆరోగ్య రక్ష పథకంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. ఈ పథకంలో చేరేందుకు ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించింది. రూ. 1200 చెల్లిస్తే చాలు. రూ. 2 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినిమా థియేటర్లలో, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. ఈ పథకానికి ప్రత్యేకంగా యాప్ ఉంది. అందులో పేర్లు నమోదు చేసుకోవచ్చు. మీసేవ కేంద్రాల్లోనైనా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. **-వడ్లమూడి శ్రీనివాస్, ఎన్టీఆర్ ఆరోగ్యసేవ జిల్లా సమన్వయకర్త**

పథకంలో చేరి ఉచితంగా శస్త్ర చికిత్స చేయించుకున్నా



ఆరోగ్యరక్ష పథకంలో చేరడంతో ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స చేయించుకోగలిగా. ఎలాంటి ఖర్చు లేకుండా రూ. 2 లక్షలకు కార్పొరేట్ వైద్య పొందాను. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఏడాది పాటు ఉచిత వైద్యసేవలు పొందవచ్చు. **-యూసఫ్ హుస్సేన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ ఉద్యోగి, నూజండ్ల**

ఆర్థిక భారం తప్పనుంది



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య రక్ష పథకం సామాన్యులకు ఉపయోపడుతుంది. గతంలో ప్రైవేటు బీమా సంస్థలో ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవాల్సి వచ్చింది. ఇందుకోసం ఏడాదికి రూ. 20 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంలో రూ. 1200 చెల్లిస్తే చాలు. ఆర్థికభారం తగ్గడంతో పాటు ఆరోగ్యానికి భరోసా లభిస్తుంది. **- నవ్య, ములకలూరు**

జీవో 64ను కొనసాగించాలి



ప్రదర్శనగా వస్తున్న వ్యవసాయ విద్యార్థులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వ్యవసాయ విద్య బీఎస్సీ కోర్సును ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు కూడా ప్రభుత్వ ఉద్యోగాలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం. 64ను కొనసాగించాలని ఏపీ వ్యవసాయ విద్యార్థుల సంఘం (ఏపీఏఎస్ఏ) నాయకులు కోరారు. సోమవారం ఏపీఏఎస్ఏ నాయకుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టరేట్ నుంచి ప్రదర్శనగా జిల్లా పరిషత్తుకు చేరుకున్నారు. 'వ్యవసాయ విద్య చదువుకున్నాం.. వ్యవసాయం చేద్దాం' అంటూ నినాదాలు చేశారు. మల్లికార్జున్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16 ప్రకారం యూజీసీ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో వ్యవసాయ విద్య బీఎస్సీ చదివి నిరుద్యోగులుగా ఉండటంతో ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించమని ప్రభుత్వాన్ని కోరటంతో జీవో నం. 64ను జారీ చేసిందన్నారు. మన రాష్ట్రంలో ఏజీ బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు జీవో నం. 64ను రద్దు చేయమని డిమాండ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కేవలం ఇక్కడ సీట్లు లభించకపోవటంతో వ్యవసాయ విద్యను ఇతర రాష్ట్రాల్లో అక్కడి అననుకూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని ఏజీ బీఎస్సీ చేశామన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ విద్యార్థులు, పట్టభద్రులు సమష్టిగా రైతులకు సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కలెక్టరును కలిసి జీవో నం. 64ను కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఏఎస్ఏ నాయకులు ఇంతియాజ్, శ్రీనివాసరావు, మౌనిక, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో స్తంభించిన ట్రాఫిక్

సచివాలయ ఉద్యోగుల అవస్థలు



ఉండవల్లిలో బారులుతీరిన వాహనాలు

ఉండవల్లి(తాడేపల్లి), న్యూస్‌టుడే: సచివాలయానికి వెళ్లే ప్రధానమార్గం ఉండవల్లిలో సోమవారం ఉదయం గంటన్నరపాటు ట్రాఫిక్ స్తంభించింది. ఉద్యోగులు సచివాలయానికి వెళ్లే సమయం కావడంతో వాహనాలు భారీసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద రహదారి ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకోవడానికి అసౌకర్యంగా ఉంటోంది. దీనికితోడు భారీవాహనాలు, ఇసుకలారీలు పెద్ద సంఖ్యలో ఇదే మార్గంలో వస్తుంటాయి. దీంతో రోజూ వాహనాలు నిలిచిపోతున్నాయి. కరకట్ట మార్గంలో ఇసుక క్వారీ తెరవడంతో గత వారం రోజులుగా లారీలు అధిక సంఖ్యలో ఉండవల్లి మీదుగా రావటంతో ట్రాఫిక్ స్తంభించటానికి ఇదో కారణం. ఉదయం, సాయంత్రం వేళల్లో పంచాయతీ కార్యాలయం వద్ద పోలీసులను నియమించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తే ఉద్యోగులు ఇక్కట్లు తొలగిపోతాయి.

దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో పసుపు ధరలు



కొమ్ములు 5200 6875
కాయ 5500 6800
(247.5 క్వింటాళ్ల అమ్మకం జరిగింది)

మిర్చియార్డు సమాచారం

మిర్చియార్డు,న్యూస్‌టుడే:

యార్డులో అమ్మకానికి వచ్చిన బస్తాలు:	59,973
అమ్మకమైన బస్తాలు:	58,918
యార్డులో నిల్వలు:	24,418

నాన్‌ఏసీ రకం, కామన్ వెరైటీ

334 రకం	రూ. 1800	నుంచి	8200
నెం5	రూ. 2000	నుంచి	7500
273	రూ. 4500	నుంచి	6800
341	రూ. 3500	నుంచి	7600
సూపర్10	రూ. 3000	నుంచి	3000

నాన్‌ఏసీ రకం, స్పెషల్ వెరైటీ

తేజ:	రూ. 2000	నుంచి	11300
బాడిగ:	రూ. 1500	నుంచి	9000
తాలు:	రూ. 800	నుంచి	4500

ఏసీ రకం, కామన్ వెరైటీ

334	రూ. 3500	నుంచి	8100
నెం5	రూ. 3000	నుంచి	7500
273	రూ. 4400	నుంచి	8200
341	రూ. 2300	నుంచి	5700
సూపర్10	రూ. 4100	నుంచి	5500

స్పెషల్ వెరైటీ

తేజ	రూ. 3600	నుంచి	రూ. 8400
బాడిగ	రూ. 3200	నుంచి	రూ. 8400
తాలు	రూ. 1800	నుంచి	రూ. 3500

మా బిడ్డ ఆచూకీ తెలపండి..!

ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : 10వ తరగతి చదువుతున్న కుమారుడు అదృశ్యమై 40 రోజులు అయిందని ఆచూకి తెలపాలని ఓ తల్లి కన్నీళ్లపర్యంతమయింది. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయానికి బాధితులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అర్బన్ ఎస్పీ విజయరావు, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు తమ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి ఆదేశించారు.

40 రోజులుగా కనిపించడం లేదయ్యా: లక్ష్మి, సంగడిగుంట

మా కుమారుడు చెన్నకేశవులు 10వ తరగతి చదువుతున్నాడు. గత నెల 18వ తేదీన మాచర్ల నుంచి గుంటూరు సంగడిగుంటలోని తాతయ్య ఇంటికి వచ్చాడు. 19వ తేదీ తిరిగి మాచర్ల వెళుతున్నానని చెప్పి వెళ్లాడు. అప్పటి నుంచి కనిపించడం లేదు. బంధువులు, స్నేహితులను విచారించినా ఫలితం లేదు. గుంటూరు జిల్లాతోపాటు విజయవాడ, హైదరాబాద్, ముంబయి వంటి నగరాల్లో వెతికినా ఆచూకీలేదు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తే మీరు వెతకండి అంటూ చెప్పి పంపిస్తున్నారు. గత 40 రోజులుగా కుమారుడి కోసం కంటిమీద కునుకులేకుండా వెతికి వెతికి అలిసిపోయాం. తమ కుమారుడి ఆచూకీ కనుక్కోవాలంటూ ఎస్పీని కలిసి వేడుకున్నాం.

దశాబ్దాల కష్టం..ఆక్రమించేశారయ్య: శ్రీనివాసరావు, ఈశ్వర్‌రెడ్డి, రాజు, వెంకటేశ్వరరావు, వెంగళాయపాలెం

మేము సంఘం డైరీలో పనిచేస్తూ నెలవారీ వచ్చే జీతం నుంచి కొంత దాచుకొని వెంగళాయపాలెం సమీపంలో ఓ రియల్‌ఎస్టేట్ సంస్థ అక్కడ స్థలాలను ప్లాట్లుగా విభజించడంతో దశాబ్దాల కిందట ఒక్కొక్కరం 200 గజాల చొప్పున కొనుగోలు చేశాం. కొందరం నెలవారీ పద్ధతిలో ఆ మొత్తాలను కట్టాం. మా పిల్లల పెళ్లి సమయంలో, మేము ఉద్యోగ విరమణ చేసే నాటికి ఆ స్థలం ఉపయోగపడుతుందని భావించాం. తీరా ఇప్పుడు ఆ స్థలం వద్దకు వెళ్లి చూస్తే కొంతమంది మా స్థలాలు ఆక్రమించడమే కాకుండా దర్జాగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. ఆ స్థలాలు మావి అని చెబుతుంటే మాపైనే దౌర్జన్యం చేస్తున్నారు. న్యాయం చేయాలని కోరాం.

ముచ్చట తీరగానే అడ్డుతొలగించుకోవాలని చూస్తున్నాడు: బాధిత యువతి, అరుంధతీనగర్

విజయవాడకు చెందిన రఘు నాలుగేళ్ల కిందట ఓ ఆసుపత్రిలో నాతో పరిచయమయ్యాడు. అప్పటి నుంచి నన్ను ప్రేమిస్తున్నాను, పెళ్లిచేసుకుంటానని వెంటపడ్డాడు. మా పెద్దలతో మాట్లాడమన్నాను. అతని ఇంట్లో వాళ్లు ఒప్పుకోక పోవడంతో మేమిద్దరం గత యేడాది లాలాపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వివాహం చేసుకున్నాం. ఆ తర్వాత అతనికి హైదరాబాద్‌లో ఉద్యోగం రావడంతో అక్కడికి తీసుకువెళ్లి కాపురం పెట్టాడు. కొద్ది నెలల నుంచి నన్ను పుట్టింటి నుంచి అధిక కట్నం తీసుకురమ్మని వేధించేవాడు. ఇప్పుడు వేరే మహిళతో సంబంధం పెట్టుకొని నన్ను చంపాలని చూస్తున్నాడు. నాకు రక్షణ కల్పించాలని న్యాయం చేయాలని కోరాను.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

తెలుగు పదం... వెలుగు పథం

'సుందర తెనుంగు' అని పొరుగువాళ్ల చేత, 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని అంతర్జాతీయ వేదికలపైనా ప్రశంసలు అందుకున్నది మన తెలుగు భాష. 'దేశభాషలందు తెలుగులెస్స' అని పదిభాషలు తెలిసిన కృష్ణదేవరాయల చేత అగ్రతాంబూలం అందుకున్న భాష కూడా మనదే. కానీ అదేం విచిత్రమో... కారణమేదైనా కానీ, కాలప్రవాహంలో తెలుగు వైభవానికి కొంత మసక ఏర్పడింది. ఈ మబ్బుల్ని తొలగించి, తెలుగు భాషా వైభవాన్ని నిత్యనూతనం చేయాల్సిన బాధ్యత నేటితరంపైనే ఉంది.

రక్తసంబంధం లేకపోయినా, మనది.. మనవాడు అనే భావన కల్పించేది మాతృభాష. ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్నప్పటికీ మన మాతృభాషలోనే ఆత్మీయత కనిపిస్తుంది. అందుకే మన భాషలో కొత్త ప్రయోగాలు చేస్తాం... అద్భుతాలు వెతుక్కుని ఆనందిస్తాం. పొత్తిళ్లలోని పాపని తల్లి ఎంత జాగ్రత్తగా పట్టుకుంటుందో మన భాషను మనం పొదివి పట్టుకుంటాం. అయితే, ఇటీవలి కాలంలో అత్యంత సహజమైన ఈ ప్రక్రియ తెలుగు భాషా వ్యవహర్తల్లో కను(విన)మరుగవుతోంది. ముఖ్యంగా నవతరంలో, పిల్లల్లో తెలుగుభాష పట్ల ఆత్మీయత కరవవుతోంది. నాకు తెలుగులో మాట్లాడటం రాదని చెప్పుకోవటం హోదాకు చిహ్నంగా మారింది.

- న్యూస్‌టుడే, విజయవాడ సాంస్కృతికం, సత్తెనపల్లి

అమ్మభాషను ఆదరిద్దాం... భావితరానికి అందిద్దాం...

అమ్మానాన్న అన్న పిలుపులను దూరం చేసుకుంటున్నాం. మమ్మీడాడీ పిలుపులో ఆంగ్లానుభూతి వెతుక్కుంటున్నాం. తెలుగు పలుకు వద్దని, ఆంగ్లమే ముద్దని పాలుగారే బుజ్జాయిని గద్దిస్తున్నాం. ఆంగ్ల బడిలో తెలుగు పదం తప్పుగా దొర్లితే జరిమానా విధిస్తే సంబరపడిపోతున్నాం. పరభాషను నేర్చుకుందాం అమ్మభాషను గుండెల్లో పెట్టుకుందామన్న భాషాప్రేమికుల నినాదాలను పెడచెవిన పెడుతున్నాం. అమ్మభాషలో పట్టు సాధిస్తే పరభాషలోనూ రాణించవచ్చని, తెలుగు పదమే వెలుగు పథమని ఇకనైనా గుర్తిద్దాం. తెలుగు గడ్డపై వెలుగులు పంచిన అమ్మ భాష నిరాదరణకు అడ్డుకట్ట వేద్దాం. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నేడు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో తెలుగు వెలుగుకు కృషి చేసిన ప్రముఖుల విశేషాలు, భాషాప్రేమికుల సూచనలతో 'న్యూస్‌టుడే' ప్రతేక కథనం.




మార్కులపై మమకారం... ఇంటర్‌లో 70 శాతం అమ్మభాషకు దూరం...

విద్యార్థి ఎదుగుదలలో పదో తరగతి ప్రథమ మెట్టు అయితే ఇంటర్మీడియట్ నిచ్చెనలా ఉపయోగపడుతుంది. ఇంటర్మీడియట్ చదువు ప్రతి విద్యార్థి దశ.. దిశను నిర్దేశిస్తుంది. అయితే మార్కుల మోజులో చాలా మంది విద్యార్థులు అమ్మభాషకు దూరమవుతున్నారు. కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు ఈ విషయంలో పిల్లల ఇష్టాల్ని కూడా పట్టించుకోకుండా ద్వితీయ భాషగా తెలుగుకు బదులు సంస్కృతాన్ని ఎంపిక చేసుకునేలా చేస్తున్నారు. డిగ్రీ వరకు మూడేళ్ల పాటు సంస్కృతం చదివినా ఒక్క పదం అర్థం చెప్పమన్నా చెప్పలేని దైన్యం. ఇంటర్‌లో తెలుగు ఒక పాఠ్యాంశంగా ఉంటే అక్కడి నుంచే అసలైన మాతృభాషా బోధన సాగుతుంది. డిగ్రీ, పీజీ చదువులను తెలుగు ప్రధాన పాఠ్యాంశంగా చేసుకుని చదివేందుకు కూడా వీలుంటుంది. నవ్యనగరిలో ఏటా ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించిన వివిధ కోర్సుల్లో 90వేల మంది చేరితే వారిలో 70 శాతం మంది సంస్కృతాన్ని రెండో భాషా పాఠ్యాంశంగా తీసుకుంటున్నారు. మార్కుల మోజు వదిలి మాతృభాషలో చదివేలా విద్యార్థుల్ని ప్రోత్సహిస్తే ఉన్నత చదువుల్లో మరింత వెలుగులీనే అవకాశముంది.

తెలుగు ఖతులు (ఫాంట్స్) పూర్తిగా ఉచితం

సంగణకాల్లో (కంప్యూటర్) ఇటీవల తెలుగు వినియోగం గణనీయంగా పెరిగింది. భాషోద్యమాలు సాధించిన విజయాల్లో ఇది కూడా ఒకటి. అయితే ఇప్పటికీ తెలుగులో ఏకరూప (యూనికోడ్) ఖతుల లభ్యత అరకొరగానే ఉంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకుని, సిలికానాంధ్ర సహాయంతో తెలుగులో ఏకరూప ఖతులను తయారు చేసి, అందరూ ఉచితంగా ఉపయోగించుకునేలా అంతర్జాలంలో అందుబాటులోకి తీసుకొచ్చింది. రామభద్ర, పొన్నాల, తిక్కన, పోతన, గిడుగు, గురజాడ, సురవరం, ఎన్టీఆర్, కొండలి, నాట్స్, శ్రీకృష్ణదేవరాయ, పెద్దన, తిమ్మన, తెనాలి రామకృష్ణ, సూరన్న, మల్లన్న, రామరాజ, ధూర్జటి... ఇవన్నీ తెలుగు ఏకరూప ఖతులు. http://fonts.siliconandhra.org లంకె ద్వారా ఈ ఖతుల్ని ఉచితంగా దిగుమతి చేసుకుని, సంగణకంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.



అరచేతిలో తెలుగు యాప్స్



రోజురోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన తెలుగు భాషా పరిరక్షణకు సాధనంగా మార్చుకునే ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అంతర్జాలంలో తెలుగు వినియోగం పెరిగింది. ఇందుకు అదనంగా చరవాణుల్లోనూ తెలుగును వినియోగించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పలురకాలైన యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిని నిక్షిప్తం చేసుకుంటు ఏ ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్, ఐఫోన్, ట్యాబ్లెట్లలోనైనా తెలుగు కీబోర్డును ఎంతో తేలికగా వినియోగించుకోవచ్చు. వీటన్నిటిని గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గూగుల్ ప్లేస్టోర్‌తో పాటు htttp://teluguvijayam.org నుంచి 'తెలుగుమాట' యాప్‌ను దిగుమతి చేసుకోవచ్చు. సూచనలకు అనుగుణంగా యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే... ఇక తెలుగు పదాల వరదే. అవసరమైనప్పుడు ఇంగ్లిషు పదాలు టైప్ చేసుకునే అవకాశం కూడా ఇందులో ఉంది. ఇంకా, 'లిపికార్ తెలుగు కీబోర్డ్', 'పాణిని కీపాడ్ తెలుగు', 'ఎనీ సాఫ్ట్ కీబోర్డ్', 'స్వరచక్ర', 'గూగుల్ ఇండిక్ కీబోర్డ్', 'ఈజీ తెలుగు కీబోర్డ్' వంటి యాప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిని మన చరవాణిలో పొందుపర్చుకోవటం ద్వారా చరవాణుల్లో తేలికగా తెలుగును వినియోగించుకోవచ్చు.

మాతృభాషకు జీవం పోస్తున్న హెరిటేజ్ పాఠశాల



అమెరికాలోని ఉడ్‌బర్న్ భిన్నజాతుల కలయిక. అక్కడి పాఠశాలల్లో చేరే వివిధ దేశాల పిల్లలకు ఇంగ్లిషు నేర్పించటం పెద్ద సమస్యగా మారింది. దీంతో ఆయా ప్రజల మాతృభాషల్లోనే ఇంగ్లిషును బోధించే వినూత్న పద్ధతికి అక్కడి విద్యాశాఖాధికారులు శ్రీకారం చుట్టారు. ఇందుకు ప్రతిరూపమే హెరిటేజ్ ప్రాథమిక పాఠశాల. ఈ పాఠశాలలో స్పెయిన్, రష్యన్ తదితర భాషల్లోనే ప్రాథమిక విద్య జరుగుతుంది. ఆ భాషల ఆధారంతోనే ఇంగ్లిషు నేర్పిస్తారు. ఇందుకోసం తల్లిదండ్రులు కూడా సహకరించి ప్రత్యేక పాఠ్య పుస్తకాలు, దృశ్యశ్రవణ బోధనోపకరణాలు తయారు చేశారు. ఫలితంగా హెరిటేజ్ విద్యార్థులు ఇప్పుడు మొత్తం దేశంలోనే ఉన్నతస్థానంలో ఉన్నారు. ఇదంతా మాతృభాషలో విద్యాభ్యాసం వల్ల వచ్చిందని అక్కడి వారు చెబుతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కోణంలో ఆలోచిస్తే మన బిడ్డలు కమ్మనైన తెలుగుభాషలో విద్య నేర్చుకునే శుభతరుణం తొందరలోనే వస్తుంది.

బుల్లిపెట్టెలోనూ తెలుగువెలుగు




ఇప్పుడంతా ఎఫ్.ఎం. రేడియో యుగం. వంటింటి నుంచి విశ్వవిద్యాలయాల దాకా ఎఫ్.ఎం ఓ అంతర్భాగంగా మారింది. కుర్రకారుకి ఆత్మీయనేస్తంగా మారింది. సరిగ్గా ఈ సందర్భాన్ని అందిపుచ్చుకున్న మన తెలుగు సాంకేతిక నిపుణులు అంతర్జాలంలోనూ రేడియో... అందులోను అచ్చ తెలుగులో వినే ఏర్పాటు చేశారు. ఇందుకోసం అంతర్జాలం ఆధారంగా పనిచేసే రేడియో కేంద్రాలు ప్రారంభించారు.- 'www.teluguoneradio.com', 'htttp://samkeertana.info', www.telugukokilaradio.com', www.manasutho.com', www.voicvibes.net', 'www.maganti.org' ఇవన్నీ ముఖ్యమైన అంతర్జాల రేడియోలు. వీటిల్లో ఆపాత మధురగీతాలు, శాస్త్రీయసంగీతం, సినిమా పాటలు, జానపద గీతాలు... ఒకటేమిటి... తెలుగు ప్రపంచమంతా చెవుల్లో రింగుమంటుంది. అయితే, అంతర్జాలగూళ్లలో మాత్రమే ఇవి దొరుకుతాయి, కాబట్టి కంప్యూటర్ తప్పనిసరి అనుకోవాల్సిన పనిలేదు. https://play.google.comtore/apps/details?d=com.ibyte-code.teuguradios యాప్‌ను పొందుపరుచుకుంటే ఆండ్రాయిడ్ చరవాణుల్లోనూ అంతర్జాల రేడియోను హాయిగా వినొచ్చు.



కీర్తి శిఖరం గిడుగు

పట్టుదలకే ప్రాణం
కార్యదీక్షకే రూపం
ఆత్మవిశ్వాసంలో అగ్రతాంబూలం
గిడుగు రామమూర్తియే
అన్నదెంతో అక్షర సత్యం
అందుకే 'భాషాశాస్త్రవేత్తగా' భాసిల్లారు
పరిశోధక, గ్రంథకర్తగా పట్టు సాధించారు
భాషా సామ్రాజ్యానికి 'సామ్రాట్టుగా' అలరి
పట్టుదలలో 'గట్టిపిడుగుగా' మారారు
సాహిత్య భాషగా వ్యవహారిక
భాషా తగునని సత్యాచరణతో
బహుచక్కగా నిరూపించారు
మహాకవి గురజాడ సైతమూ
ఆ మహోద్యమానికి లెస్సగా
చేయి కలిపారు
ఓ అసమాన ప్రజ్ఞాశాలీ!
నీమనో నిశ్చయానికి ఆకొండ
కోనలే కొండంత సాక్ష్యం
అందుకే 'తెలుగు భాష'
ఉన్నంత కాలం
తరుగదయ్యా నీ కీర్తి శిఖరం



- గడేపల్లి మల్లికార్జునుడు,
తెలుగు భాషా పండితులు

కెనడా ఆదర్శం



దేశం ఏర్పడి 150 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఇటీవలే కెనడా ప్రభుత్వం 'కెనడా 150' పేరుతో స్థానిక భాషకు సంబంధించి ఒక ఖతి (ఫాంట్)ని విడుదల చేసింది. అన్ని ప్రభుత్వ కార్యకలాపాలతో పాటు ప్రజలందరూ అన్నివిధాలుగా, అన్ని సంగణకాల్లో ఉచితంగా, స్వేచ్ఛగా ఉపయోగించుకునేందుకు అక్కడి ప్రభుత్వం వీలు కల్పించింది. దీంతో ఇప్పటిదాకా ఏ ఖతి వాడాలన్న విషయంలో ఉన్న సందిగ్ధతకు తెరపడింది. దీంతోపాటు ప్రజలందరూ తమ భాషను అచ్చులోకి తీసుకువచ్చేందుకు మేలైన సౌకర్యం ఏర్పడింది.

ఇదీ యువతరం అవగాహన...

మనందరి భాష.. అమ్మ భాష.. తెలుగుపై ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉన్న అవగాహనను తెలుసుకునేందుకు 'న్యూస్‌టుడే' బృందం ఆది, సోమవారాల్లో నవ్యనగరి పరిధిలోని 600 మందిని పలకరించింది. భాషపై విద్యార్థులకు ఉన్న పట్టును తెలుసుకునేందుకు నాలుగు చిన్న పాటి ప్రశ్నలు సంధించగా చాలా మంది సరైన సమాధానాలు చెప్పలేకపోయారు. భాషా ప్రేమికులుగా మన విద్యార్థులు మారాల్సిన అవసరముందనే విషయాన్ని సర్వే వెల్లడించింది.

1. తెలుగు భాషా దినోత్సవం ఎందుకు నిర్వహించుకుంటాం..? ప్రాధాన్యం ఏమిటి..?
అ) తెలుసు : 221 ఆ) తెలియదు: 379 (జవాబు : గిడుగు రామ్మూర్తి జయంతి)
2. తెలుగు వర్ణమాలలోని మొత్తం అక్షరాల సంఖ్య..?
అ) తెలుసు : 62 ఆ) తెలియదు : 538 (జవాబు : 56)
3. రైలు పదానికి తెలుగు అర్థం ఏమిటి..?
అ) : తెలుసు: 297 ఆ) తెలియదు : 303 (జవాబు: ధూమశకటం)
4. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని అన్నది ఎవరు..?
అ) : తెలుసు: 213 ఆ) తెలియదు : 387 (జవాబు: శ్రీకృష్ణదేవరాయలు)

మన తెలుగుభాషను కాపాడుకోవటానికి కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, సుప్రసిద్ధ భాషోద్యమకార్యకర్త డాక్టర్ జి.వి.పూర్ణచంద్ చేసిన సూచనలు...



మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా తెలుగు భాష వాడుకలో మార్పులు తీసుకురావాలి.

పాలనాభాషగా తెలుగు అమలులో ఎదురయ్యే సమస్యల్ని తొలగించటానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

తెలుగు మాధ్యమ విద్యాలయాల పరిరక్షణకు, పరిపుష్టికి చర్యలు తీసుకోవాలి.

మాండలికాలతో సహా సర్వసమగ్రంగా ఉండే తెలుగు నిఘంటువు తయారుచేయాలి.

తెలుగు బోధన విధానాల్లో నూతనత్వానికి చోటివ్వాలి. బలవంతంగా చెప్పటం కన్నా తెలుగులోని మాధుర్యాన్ని, ప్రయోజనాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలి. ఆ తర్వాత వారే స్వయం ప్రేరణతో తెలుగు నేర్చుకుంటారు.

యంత్రానువాద ప్రక్రియలో ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించేందుకు తెలుగుభాష తెలిసిన సాంకేతిక నిపుణులతో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

సాంకేతికంగా తెలుగు లిపిని నవీకరణ చేయాలి.

శాసనాలతో సహా ఇతర ప్రాచీన సాహిత్య ఆధారాలను నేటి భాషారూపానికి తగినట్లు మార్పు చేయాలి.

ప్రసార మాధ్యమాల్లో, వాణిజ్య ప్రకటనల విషయంలో తెలుగు భాషా వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇందుకు స్వీయ నియంత్రణ పాటించాలి.

ప్రభుత్వం తక్షణం స్పందించాలి



మన ప్రభుత్వం తెలుగు భాష పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యత చాలా తక్కువ. డిగ్రీ స్థాయిలో తెలుగుభాష పూర్తిగా వివక్షకు గురైంది. రాష్ట్ర విభజన ఫలితంగా తెలుగు అకాడమీ మనకు దక్కలేదు. మన ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లయినా తెలుగు అకాడెమి ఏర్పాటు వాగ్దానం స్థాయి దాటి బయటకు రావటం లేదు. మరోపక్క పాఠశాల స్థాయిలోనూ ఇంగ్లిషు మాధ్యమం విశ్వరూపం దాలుస్తోంది. వీటన్నిటికీ అడ్డుకట్ట వేసి, తెలుగు రాష్ట్రంలో తెలుగు వెలుగులు సజీవంగా ఉండటానికి ప్రభుత్వం తక్షణం స్పందించాలి. అన్ని అధికారిక కార్యకలాపాల్లోనూ తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి. డిగ్రీ వరకు తెలుగును తప్పనిసరి అంశంగా చదవాలనే చట్టం తీసుకురావాలి.

-డాక్టర్ గుమ్మా సాంబశివరావు, సాహితీవేత్త,
రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీత

ఇంటింటా ఉద్యమం జరగాలి



తెలుగు భాషా పరిరక్షణ అనేది ఏ కొందరు వ్యక్తులు లేదా సంస్థల బాధ్యత మాత్రమే కాదు. తెలుగు పౌరుడిగా పుట్టిన ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అది. ప్రతి తెలుగు పౌరుడు తనకు తానుగా భాషా పరిరక్షణ మహోద్యమంలో భాగం తీసుకోవాలి. ఇంటింటా భాషా పరిరక్షణ మహోద్యమం ప్రారంభం కావాలి. భాష కేవలం సమాచార ప్రసారం కోసం మాత్రమే కాదు. అది మనలో విజ్ఞానాన్ని, వివేకాన్ని పెంచుతుంది. సంస్కృతి, సంప్రదాయాలకు పునాదిగా నిలుస్తుంది. అంతిమంగా తెలుగు పౌరులుగా మన ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పి, మనకొక గుర్తింపు తెచ్చేది మన భాష మాత్రమే.

-'ఆచార్య' మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి,
విశ్రాంత అధ్యాపకులు, ప్రసిద్ధ సాహితీవేత్త

భాష మనది... బాస మనది

రోజువారీ వ్యవహారంలో తెలుగు రాని వారితో తప్ప మిగిలిన వారందరితో పూర్తిగా తెలుగులోనే మాట్లాడుదాం.

ఉత్తర ప్రత్యుత్తరాలతో సహా, అన్ని అధికారిక, అనధికారిక లేఖలను తెలుగులోనే రాద్దాం.

మనం వాడుతున్న ఇంగ్లిషు పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే తెలుగు పదాలను సృష్టించుకుని, వాటిని వాడుకలోకి తీసుకొద్దాం.

సంచారవాణి (సెల్‌ఫోన్)లో పేర్లను తెలుగులోనే నమోదు చేసుకుందాం. సంక్షిప్త సందేశాలను (ఎస్.ఎం.ఎస్) తెలుగులోనే పంపిద్దాం.

పుట్టినరోజు, వివాహం, గృహప్రవేశం మరే శుభకార్యమైనా శుభాకాంక్షలను తెలుగులోనే పంపిద్దాం.

మన బిడ్డలకు, భవనాలకు, దుకాణాలకు కమ్మనైన తెలుగుపేర్లు పెట్టుకుందాం.

మన బిడ్డల చేత తెలుగులోనే దినచర్య (డైరీ) రాయిద్దాం. మనమూ నేటి నుంచే ఈ పని ప్రారంభిద్దాం.

మన పిల్లలకు ప్రాథమిక విద్యాభ్యాసం తెలుగులోనే చేయిద్దాం.

అన్ని శుభ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రికల్ని తెలుగులోనే వేయిద్దాం.

రోజుకు కనీసం రెండు అచ్చ తెలుగు పదాలను మన బిడ్డలకు నేర్పిద్దాం.

తెలుగు సాహిత్య ప్రచురణలు కొనుగోలు చేద్దాం. తెలుగు రచయితల్ని ప్రోత్సహిద్దాం.

అమ్మమ్మలు, తాతయ్యల్ని అడిగి మన తెలుగు సంప్రదాయాలు తెలుసుకుని, ఆచరణలోకి తీసుకొద్దాం. వీటిద్వారా మనకు తెలియని ఎన్నో తెలుగు పదాల్ని వినియోగంలోకి తీసుకురావటం సాధ్యమవుతుంది.

తెలుగులో మాట్లాడటాన్ని నామోషీగా భావించటాన్ని వదిలేద్దాం. కమ్మనైన అమ్మ భాషలో మాట్లాడుకుందాం.

అభినందనలు, పలకరింపులు, ఉషోదయపు శుభాకాంక్షలు, దూరవాణి సంభాషణలు అన్నీ తెలుగులోనే చెప్పుకొందాం.

తెలుగు వెలుగులను మరుగునపరిచే ప్రతి చర్యనూ ఖండిద్దాం. భాషా పరిరక్షణ సైనికులుగా భాషా పరిరక్షణ మహోద్యమంలో భాగం పంచుకుందాం.

కలంతో.. కళలతో..



తమ కలంతో.. కళలతో తెలుగు భాషా వికాసానికి ఎంతోమంది నవ్యనగరిలో కృషి చేశారు. మహాకవి క్షేత్రయ్య, తిక్కన, జక్కన్న, గుడిపాటి వెంకటాచలం, గుర్రం జాషువా, త్రిపురనేని రామస్వామి, నండూరి, జాలాది, విశ్వనాథ సత్యనారాయణ, వేటూరి, కొడవటిగంటి కుటుంబరావు, రావూరి భరద్వాజ, బలిజేపల్లి లక్ష్మీకాంతం, రాయప్రోలు సుబ్బారావు, శంకరమంచి సత్యం, బుర్రకథల నాజర్, పాపినేని శివశంకర్, సుఖమంచి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, తెన్నేటి హేమలత, ముప్పాళ్ల రంగనాయకమ్మ, వాసిరెడ్డి సీతాదేవి, సముద్రాల రాఘవాచార్యులు, రామానుజాచార్యులు, చాగంటి సోమయాజులు, మధురాంతకం రాజారావు.. ఇలా ఎందరో తెలుగు భాషకు ప్రపంచ స్థాయి గుర్తింపును తెచ్చారు. మహనీయుల కథలు.. కథనాలు.. పాటలు.. విభిన్న కళలు భాషకు ఎంతో వన్నె తెచ్చాయి.

వాచకం.. అద్భుతం..




అరే ఏం వాక్చాతుర్యం.. ఆ మాటల కట్టు చూస్తే ఇట్టే పడిపోవాల్సిందే అంటాం. సినిమా కళాకారుల ప్రభావం ప్రధానంగా వాచకంతో ఉంటుంది. నవ్యనగరిలో ఎంతోమంది తమ అద్భుత వాచకంతో తెలుగు భాషా వికాసానికి కృషి చేశారు. ఇప్పటికీ కొందరు కళాకారుల నుంచి ఆ కృషి కొనసాగుతూనే ఉంది. ఎన్టీఆర్‌ను తెలుగు ప్రజల ఆరాధ్యదైవంగా చేసింది ఆయన వాచకమే. అక్కినేని నాగేశ్వరరావు, ఘట్టమనేని కృష్ణ, శోభన్‌బాబు, హరికృష్ణ, బాలకృష్ణ, మహేష్‌బాబు, చంద్రమోహన్, రాజేంద్రప్రసాద్, నూతన ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వరరావు, వేమూరి గగ్గయ్య, సావిత్రి, కాంచనమాల, శారద, షావుకారు జానకీ, మణిశర్మ, నిర్మల, సుత్తివేలు, ఏవీఎస్, బ్రహ్మానందం, జయప్రకాష్‌రెడ్డి .. వీరంతా తమ మాటల కట్టుతో అందరిని ఆకట్టుకునేవారే. ప్రత్యక్షంగా.. పరోక్షంగా భాషాభివృద్ధికి వారు విశేష కృషి చేస్తున్నారు.

కోర్టు తీర్పులు తెలుగులో..



ప్రాచీన భాషగా తెలుగుకు గుర్తింపు లభించిన తరుణంలో కొందరు న్యాయమూర్తులు మాతృభాషపై మమకారంతో ఎన్నో ఏళ్లుగా ఆంగ్ల భాషలో ఇస్తున్న తీర్పులను తెలుగులో ఇచ్చి ఆదర్శంగా నిలిచారు. గుంటూరు నాలుగో అదనపు జిల్లా కోర్టు జడ్జిగా పని చేస్తూ న్యాయమూర్తి జి.శ్రీనివాసరావు తెలుగులో తొలి తీర్పు ఇచ్చారు. తెనాలి కోర్టులో రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ న్యాయమూర్తి జి.ప్రభాకర్, సత్తెనపల్లి మొదటి అదనపు కోర్టు జడ్జిగా పనిచేస్తూ న్యాయమూర్తి ఎండీ నజీర్ ఉల్‌ఐన్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ న్యాయమూర్తి హెచ్.అమరరంగేశ్వరరావులు కోర్టు తీర్పులను తెలుగులో ఇచ్చారు. బ్రిటీషు కాలం నుంచి కోర్టు వ్యవహారాలు తెలుగులో కొనసాగుతున్నాయి. దీనికి భిన్నంగా మాతృభాషలో తీర్పులిస్తూ జడ్జిలు ఆదర్శంగా నిలుస్తున్నారు. అమ్మభాషపై తమ మమకారాన్ని చాటుతున్నారు.

చూస్తూ నేర్చుకుందాం



చదివిన దానికన్నా చూసింది బాగా గుర్తుంటుందనేది చాలామందికి తెలిసిన విషయమే. అక్షరాలుగా గుర్తుపెట్టుకోవడం చిన్న వయసులో కొంచెం కష్టమైన పనే. అందులోనూ వత్తులూ, గుణింతాలతో కూడిన తెలుగు వర్ణమాలను గుర్తుంచుకోవడం కొంచెం ఇబ్బంది కలిగించే విషయమే. కానీ అక్షరాలంటే ఏమిటో తెలియకపోయినా కంటికి అందంగా కనబడిన రేఖాచిత్రాలను గుర్తుపెట్టుకోవడం, వాటిని అనుకరించాలని ప్రయత్నించడం మూడు నాలుగేళ్ల వయసులో పిల్లలు చేసేపనే. అక్షరాలను అందంగా పిల్లల కంటికి కనబడేలా అలంకరిస్తే వారిని అవి ఆకర్షిస్తాయనీ, మదిలో ముద్రించుకుపోతాయని భావించారు ఒక మిత్ర బృందం. ఈ సూత్రం ఆధారంగా పిల్లలకు తెలుగు మీద మక్కువ కలిగించాలని పూనుకున్నారు విజయవాడకు చెందిన రంజిత్, కిరణ్, వెంకట్. స్వయంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా, ప్రవాసాంధ్రులుగా ఉన్న వీరు వారి పిల్లలకు మాతృభాష మీద మక్కువ పెంచడంలో ఉన్న కష్టనష్టాలను చర్చిస్తుండగా ఈ ఆలోచన వచ్చింది. కూల్‌ఫాబెట్స్(తెలుగులో ఆకర్షణీయమైన అక్షరమాల అనాలి) పేరుతో ఒక సంస్థ స్థాపించారు. పిల్లలు పాలుతాగే మగ్గులు, వారు ధరించే దుస్తులు, వారి గదుల్లో తగిలించే గోడపత్రికలు ఇలా అనేక రకాల వస్తువులపై అందంగా అక్షరాలను ముద్రింపజేశారు. వారి సన్నిహితులు, స్నేహితులు ప్రవాసాంధ్రుల నుంచీ, రాష్ట్రం బయట ఉంటున్న తెలుగు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల నుంచీ మంచి స్పందన వచ్చిందని రంజిత్ తెలిపారు.

– న్యూస్‌టుడే, హనుమాన్ జంక్షన్

అమ్మభాష హిందీ... తెలుగుభాషకు కృషి...



బి.ఎం.పి.సింగ్

మాతృభాష హిందీ అయినా తెలుగు భాష కోసం నగరానికి చెందిన బి.ఎం.పి.సింగ్ విశేష కృషి చేశారు. రాజస్థాన్ నుంచి వచ్చి విజయవాడ నగరంలో స్థిరపడిన ఆయన చిన్ననాటి నుంచే తెలుగుపై మక్కువతో భాషపై పట్టు సాధించారు. రైల్వే పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తెలుగు భాషాభివృద్ధి కోసం విశేషంగా పాటుపడ్డారు. విద్యార్థులకు కూడా తెలుగు తియ్యదనాన్ని వివరించి మాతృభాష తెలుగు భాషపై మక్కువ పెంచారు. తెలుగు భాషపై పట్టుపెంచుకొని పలు రచనలు చేశారు. ఆయన రచనలకుగాను భారత రాష్ట్రపతి ప్రసంశాపత్రంతో పాటు వివిధ సంస్థల నుంచి పురస్కారాలు సైతం అందుకున్నారు. కనుమరుగవుతున్న తెలుగును పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని సింగ్ అన్నారు. ప్రభుత్వం కూడా తెలుగు భాషాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేట్టాలన్నారు.

– గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే

Junior Inter

STUDY PLAN

Physics

ప్రతిభ

To get a glamourous score...

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = nC_V\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ Nm^2 Kg^{-2}

2) $R = \frac{25}{3}$ J mol^{-1} k^{-1} = 2 Cal mol^{-1} k^{-1}

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant
$\sigma = 5.67 \times 10^{-8}$ Wm^{-2} K^{-4}

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (chapters 1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)
$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\,\Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**

2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.

2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.

3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.

4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.

5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూయేషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

36 మండలాల్లో 8.3 మి.మీ వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని 36 మండలాల్లో ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు 8.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు తెలిపారు. రాజుపాలెం-46.2, మాచవరం-42.8, దుగ్గిరాల-39.2, తాడికొండ-32.2, తెనాలి-29.2, ఫిరంగిపురం-27.4, కొల్లిపర-21.2, సత్తెనపల్లి-20.6, కొల్లూరు-16.2, చేబ్రోలు-16 మిల్లీ మీటర్ల వర్షపాతం కురిసింది.

విశ్రాంత ఉద్యోగుల సంక్షేమమే ప్రధానం



మాట్లాడుతున్న సాంబశివరావు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక బృందావన గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయం బాలాజీ మండపంలో సోమవారం విద్యుత్తు ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి ఎ.సాంబశివరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పలువురు విశ్రాంత అధికారులు పాల్గొని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం అసోసియేషన్‌ను స్థాపించినట్లు, ఈ దిశగా రెండు సంవత్సరాల నుంచి కృషి చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎ.వి.కాళేశ్వరరావు, సింహాద్రి, వీరభద్రరావు తదితరులు ప్రసంగించారు. అసోసియేషన్ ప్రాంతీయ కార్యదర్శి వాసుదేవ శర్మ వార్షిక నివేదికను సమర్పించారు.

వేతన బకాయిలు చెల్లించాలి

మల్లికార్జునపేట, న్యూస్‌టుడే: అర్బన్ హెల్త్ కేంద్రాల్లోని ఉద్యోగులకు చెల్లించాల్సిన వేతన బకాయిలను వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, టీచర్లు, కార్మికుల జేఏసీ ఛైర్మన్ వై.నేతాజీ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం అర్బన్ హెల్త్ కేంద్రాల నిర్వహణను అపోలో సంస్థకు అప్పగిస్తుందని, అపోలో సంస్థ జిల్లాలో అన్ని కేంద్రాలను వివిధ తేదీల్లో ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రెండు నుంచి నాలుగు నెలల వేతన బకాయిలను వెంటనే ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. ఈ మేరకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్–అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్మీస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారాస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా..., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా — ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO — ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యూరాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

నివారణకు..

గుడ్ల సముదాయాలను ఏరివేయాలి. జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి. ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.

ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.

పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిపైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, ఆర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు అశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంద్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారిండం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలంపైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, హాలహర్వి



సాక్షర భారత్ సాక్షాత్కారమేదీ?

నామమాత్రంగా కేంద్రాల నిర్వహణ

లక్ష్యానికి దూరంగా పథకం



సాక్షర భారత్ కేంద్రం

వయోజనులకు సరస్వతీ కటాక్షం కోసం ఏర్పాటు చేసిన సాక్షర భారత్ పథకం లక్ష్యానికి దూరంగా ఉంటోంది. జిల్లాలో అక్షరాలు నేర్పేందుకు సాక్షర భారత్ కేంద్రాలను ప్రారంభించారు. ఒక్కొక్క పంచాయతీకి ఇద్దరు సమన్వయకర్తలను నియమించారు. నిరంతర విద్యా ప్రక్రియలో భాగంగా ప్రతి కేంద్రంలో పుస్తకాలు, దినపత్రికలు ఉంచాలి. కనీసం పత్రికలను కొనేందుకూ నిధులు రావడం లేదు.

న్యూస్‌టుడే, నూజండ్ల

గ్రామాల్లో వయోజనులందరినీ అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సాక్షర భారత్ లక్ష్యానికి చేరువ కాలేకపోతోంది. గ్రామ, మండల కమిటీల ఆధ్వర్యంలో వయోజనులకు చదువు చెప్పేందుకు సమన్వయకర్తలను ఎంపిక చేశారు. అయితే వారికి సకాలంలో వేతనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. ప్రతిసారి ఎనిమిది, తొమ్మిది నెలలకు ఒకసారి వేతనాలు అందిస్తూ వారిని నిరుత్సాహపరుస్తోంది. దీంతో సాక్షర భారత్ కేంద్రాల నిర్వహణ నామమాత్రంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో 1,011 పంచాయతీలున్నాయి. అయితే వీటిలో 987 పంచాయతీల్లో సాక్షర భారత్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పంచాయతీలో రెండు సాక్షర భారత్ కేంద్రాల చొప్పున జిల్లాలో 1974 కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం వేతనాలను నెలనెలా అందించి, పర్యవేక్షణ వేగవంతం చేస్తేనే అక్షరాస్యత పెంచే అవకాశం ఉంటుంది.

జిల్లాలో వయోజన విద్యాకేంద్రాలు సంఖ్య	987
పనిచేస్తున్న సమన్వయకర్తలు	1974
ఖాళీల సంఖ్య	48

పది నెలలుగా అందని వేతనం

సాక్షర భారత్‌లో ప్రతి గ్రామానికి ఇద్దరు సమన్వయకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. గ్రామ సమన్వయకర్తలకు నెలకు రూ. 2వేలు వేతనం, మండల సమన్వయకర్తలకు రూ.6 వేలు వేతనంగా అందిస్తున్నారు. అయితే వీరికి నెలనెలా అందడం లేదు. గత నవంబరు నుంచి వేతనాలు లేవు. దీంతో కొంత మంది సమన్వయకర్తలు విధినిర్వహణపై చిత్తశుద్ధి కనబరచడం లేదు. గ్రామ సమన్వయకర్తలు వారి వారాంతపు ప్రణాళికను సిద్ధం చేసేందుకు ప్రతివారం మండల సమావేశంలో పాల్గొనాలి. ఇందుకుగాను ప్రతి వారం రూ.50 ప్రభుత్వం అందిస్తుంది. గత మూడేళ్లుగా జిల్లాలోని 1974 మంది సమన్వయకర్తలకు టీఏ, డీఏ సైతం అందడంలేదు. దీంతో వారాంతపు సమావేశాలు అక్కడక్కడా నామమాత్రగానే జరుగుతున్నాయి. ఇక మండల ((సమన్వయకర్తలకు ప్రతి నెలా రూ. 500 శాశ్వత రవాణా భత్యం ఇవ్వాలి. కానీ గత మూడేళ్లుగా అందడం లేదు.

దిన పత్రికలకూ బిల్లుల్లేవు..

ప్రతి పంచాయతీలో వయోజనుల కోసం ఏవైనా రెండు దినపత్రికలు వేసుకొనేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇందుకు బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుంది. కానీ గత మూడేళ్లుగా దినపత్రికల బిల్లు సమన్వయకర్తలకు అందడంలేదు. దీంతో కొన్ని గ్రామాల్లో పత్రికలను వేయించడం మానేశారు. దీంతో చదువు సంగతి అలా ఉంచితే వయోజనకులకు కనీసం దినపత్రికలను సైతం అందించలేని పరిస్థితిలో ఉన్నారు.

బిల్లులు అందవు



పది నెలలుగా వేతనాలు, మూడేళ్లుగా దినపత్రికల బిల్లులు, టీఏ, డీఏలు అందడం లేదు. ఆర్థికంగా ఇబ్బందికరంగా ఉంది. సమస్యను ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. **-అయ్యపరెడ్డి, సమన్వయకర్తల సంఘం జిల్లా అధ్యక్షులు**

ఆర్థికంగా ఇబ్బందులు



నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో ఆర్థి కంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. టీఏ, డీఏలు సంవత్సరాల తరబడి రావడంలేదు. సొంత ఖర్చులు పెట్టుకొని సమావేశాలకు వెళ్లాల్సి వస్తుంది. ఇచ్చిన సిమ్ కార్డులు తీసేసుకున్నారు. దీంతో ఫోన్, జిరాక్స్ కాపీల బిల్లులు అన్నీ కలిసి ఖర్చు భారమైంది. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి. **- సుబ్బరామయ్య, నూజండ్ల మండల సమన్వయకర్త**

వేతనాలు ఇవ్వడం లేదు



వేతనాలు ప్రతి నెలా ఇచ్చి లక్ష్యం నిర్దేశిస్తే ఫలితాలు వస్తాయి. ఎనిమిది, పదినెలలకు కూడా వేతనాలు ఇవ్వడం లేదు. ప్రతినెలా వేతనం ఇస్తే ఆనందంగా పనిచేయగలుగుతాం. బాధ్యతాయుతంగా లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడి పనిచేయగలం.
- రామాంజనేయులు, గ్రామ సమన్వయకర్త

బడ్జెట్ వచ్చిన వెంటనే వేతనాలు అందజేస్తాం

రాష్ట్రంలో ఆర్థిక సమస్యల వల్ల ప్రతి నెలా వేతనాలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూపొందించలేదు. బడ్జెట్ ఇచ్చిన వెంటనే వేతనాలు అందజేస్తాం. వచ్చే నెలలో వేతనాలు అందించడానికి బిల్లులు సిద్ధం చేశాం. కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి. దినపత్రికలు వేయించుకోవాలి సమస్యను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో వేతనాలు అందేలా కృషి చేస్తాం. టీఏ, డీఏలు కూడా ఇస్తాం. వేతనాలు రాలేదని కేంద్రాలు నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటాం. **- శరత్ ప్రసాద్, జిల్లా డిప్యూటీ డైరెక్టర్**

క్రీడా స్ఫూర్తితో విజయం కోసం కృషి చేయాలి

5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

నగర మేయరు కోనేరు శ్రీధర్



గౌరవ వందనం స్వీకరిస్తున్న విజయవాడ మేయర్ శ్రీధర్, చిత్రంలో కమిషనర్ నివాస్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడా స్ఫూర్తితో విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర మేయరు కోనేరు శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సీనియర్ (స్త్రీ, పురుషుల) సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ భరతావని నుంచి విచ్చేసిన పలువురు క్రీడాకారులు, క్రీడాధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటల్లో ఓడినా నిరాశపడకుండా విజయం వైపు పయనించాలన్నారు. విజయవాడ నగరానికి క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ వంటి పలు జాతీయ పోటీలు నిర్వహించారన్నారు. ఆర్చరీలో నగరానికి చెందిన స్వర్గీయ చెరుకూరి లెనిన్, వెన్నం జ్యోతిసురేఖ, చదరంగంలో అర్జున, పద్మశ్రీ అవార్డు గ్రహీత కోనేరు హంపి రాణించి నగరానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. వీఎంసీ ఆధ్వర్యంలో 28 ఉన్నత పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆయా పోటీల్లో పాల్గొనేందుకు అయ్యే ఖర్చులను నగర పాలక సంస్థ భరిస్తుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ఇదే స్టేడియంలో అంతర్జాతీయ షట్లర్ ప్రకాష్ పడుకొనే ఆడారన్నారు. నగరానికి చెందిన వెన్నం జ్యోతిసురేఖ విలువిద్యలో అర్జున అవార్డుకు ఎంపికవడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. ఫుట్‌బాల్, వాలీబాల్, జిమ్నాస్టిక్స్ క్రీడలతో మిళితమై ఉన్నదే సెపక్ తక్రా అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ సెపక్ తక్రా సమాఖ్య అధ్యక్షుడు ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఆడే ఆటని, రాష్ట్రంలో పలు జాతీయ, అంతర్జాతీయ పోటీలు నిర్వహించామన్నారు. క్రీడా కోటాలో ఈ క్రీడను కూడా ప్రవేశపెట్టే విధంగా సహకరించాలన్నారు. మరో అతిథి శాప్ ఓఎస్డీ పి.రామకృష్ణ మాట్లాడుతూ పలు జాతీయ పోటీలకు నగరం వేదికగా మారిందన్నారు. ఇటీవల జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయన్నారు. 5వ దక్షిణ భారత సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ నిర్వహణకు శాప్ రూ.4లక్షలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. జిల్లా సెపక్ తక్రా సంఘం ఛైర్మన్ బొండా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ క్రీడను నగరంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం నగర మేయరు ఛాంపియన్‌షిప్‌ను లాంఛనంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ముందుగా రంగురంగుల జెండాలు చేతబట్టి సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు అగ్రభాగాన నవడగా.. పలు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేస్తూ అతిథులకు గౌరవ వందనం చేశారు. అనంతరం చిల్డ్రన్స్ మాంటిస్సోరి హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు 'స్వాగతం.. స్వాగతం.. సుస్వాగతం..'అంటూ స్వాగత నృత్యం అతిథులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జాతీయ సెపక్ తక్రా సమాఖ్య కార్యదర్శి యోగిందర్ సింగ్ దహియా, సౌత్ జోన్ కన్వీనర్ డి.బాలమురుగన్, రాష్ట్ర క్రీడాధికారి, యోగా సమన్వయకర్త పి.రవీంద్రనాథ్, రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు, జిల్లా సంఘం అధ్యక్షుడు పువ్వాడ బాలమురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి, ఛాంపియన్‌షిప్ కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రమేష్, డీఎస్డీవో బి.శ్రీనివాసరావు, స్థానిక 17వ డివిజన్ కార్పొరేటర్ సీహెచ్‌సుజాత, తదితరులు పాల్గొన్నారు.



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి



మృతుడు మనోజ్‌కుమార్

ఈదుపల్లి (నగరం)న్యూస్‌టుడే : మూడు నెలలు కూడా నిండని తన కొడుకుకు నడక నేర్పకుండానే అతని గుండె మూగబోయింది. ఈదుపల్లి సమీపంలోని ఓల్డ్ రెయిన్ కోర్స్ డ్రెయిన్‌లో ఆదివారం చేపల వేటకు వెళ్ళిన మనోజ్ కుమార్(24) ప్రమాదవశాత్తు నీటిలో పడి మునిగిపోయి మృత్యువాత పడ్డాడు. నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన మనోజ్ అదే కాలువలో అచ్యుతపురం సమీపంలో శవమై దొరికాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. మృతదేహన్ని పంచనామా కోసం రేపల్లె ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మనోజ్‌కు రెండేళ్ల కిందటే వివాహమైంది. మూడునెలల చిన్నారిని చూస్తూ.. తమ బాగోగులు చూసేవారే లేరంటూ.. మనోజ్ భార్య రోదించిన తీరు వారి బంధువుల్ని కంటతడి పెట్టించింది. మనోజ్ తల్లి చాలా రోజుల క్రితమే అనారోగ్యంతో మంచం పట్టగా.. ఇప్పుడు పుత్రుడి మరణం ఆమెను మరింత కలచివేస్తోంది.

5 నుంచి ఆన్‌లైన్‌లో నంబర్ల వేలం

పట్టాభిపురం: సెప్టెంబర్ 5వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో వాహనాల ప్రీమియం నంబర్ల వేలం నిర్వహిస్తున్నట్లు గుంటూరు ఉపరవాణా శాఖ కమిషనర్ రాజారత్నం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీలర్ల వద్ద ప్రీమియం నంబర్లకు రూ.100లు ఫీజు చెల్లించిన వారు మాత్రమే ఈ వేలంలో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. నాన్ ట్రాన్స్‌పోర్టు వాహనాలకు ఏపీ07డీజే సిరీస్‌లోని సంఖ్యలకు వేలం జరుగుతుందన్నారు. 5వ తేదీన 1, 9, 999 నంబర్లకు, 7న 99, 555, 666, 888, 3333, 4444, 5555 లకు, 12న 444, 567, 786, 1116, 3366, 3456, 4455 లకు, 13న 3, 111, 306, 2345, 3636, 3663, 3699, 4545, 4554, 4567, 4599, 5678 నంబర్లకు వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు రవాణా శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వోగా రమేష్ కొనసాగింపు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా రమేష్ మరి కొంతకాలం కొనసాగనున్నారు. ఆయన గత 15 రోజుల నుంచి ఈ అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. డీఎంహెచ్‌ఓ శ్యామల సెలవు అనంతరం ఈనెల 28న విధుల్లో చేరాల్సి ఉంది. ఆమె సెలవు పొడిగించడంతో జిల్లా క్షయ నివారణాధికారిగా పనిచేస్తున్న రమేష్‌కు అదనంగా డీఎంహెచ్‌ఓ బాధ్యతలను కూడా అప్పగించారు. దీంతో ఆయన డీటీసీఓతో పాటు డీఎంహెచ్‌ఓ బాధ్యతలను కూడా నిర్వహించాల్సి ఉంటుంది.



అక్క బాటలో నడిచేద్దామా!



ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.




మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!


కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశారా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!



టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?



> జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం
> – భర్తృహరి

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క☐
2. Dream క☐
3. Elephant క☐
4. Eye క☐
5. Frog క☐
6. Stick క☐
7. Story క☐
8. Pen క☐

- కె.గోపాల పిళ్లై, సంతపేట



విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE


జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం : a

డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?
- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

జరగని సమావేశం జరిగినట్లుగా..

అధికారుల నిర్వాకం

తుళ్లూరు: తహసీల్దారు కార్యాలయాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన ఆహార సలహా కమిటీ సమావేశాలు అపహాస్యం పాలవుతున్నాయి. తుళ్లూరులో జరిగిన తీరు విమర్శలకు తావిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. తుళ్లూరు తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ఆహార సలహా సంఘ సమావేశం నిర్వహించినట్లుగా అందులో వివిధ రాజకీయపార్టీల నాయకులు హాజరై పలు అంశాలు తీర్మానించినట్లు మినిట్స్ పుస్తకంలో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. తర్వాత ఇంటింటికీ తిరిగి సభ్యుల సంతకాలను సేకరించారు. అధికారుల తీరు చూసి సభ్యులు ముక్కున వేలేసుకొన్నారు. దీనిపై రాజకీయపక్షాలకు చెందిన నాయకులను న్యూస్‌టుడే వివరణకోరగా మాకెవ్వరికీ ఈ విషయం చెప్పలేదని, వీఆర్వోలు నేరుగా ఇళ్లకు వచ్చి సంతకాలు చేయించుకొన్నారని చెప్పారు. దీనిపై తహసీల్దారు ఏ.సుధీర్‌బాబును మాట్లాడుతూ కార్యాలయంలో ఆహార సలహా సంఘ సమావేశం నిర్వహించామని చెప్పారు. తీర్మానాలు ఏమి చేశారో తనకు తెలియదని చెప్పారు.

విద్యాశాఖ గొంతులో వెలక్కాయ్!

మొదటిపేజీ తరువాయి

జరుగుతోందని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ భావించి ప్రస్తుతం ఆయన అధికారాలకు కోత వేశారు. ఇప్పటిదాకా పూల్ కోటాలోకి వచ్చిన ఉపాధ్యాయులందరూ నేతల ద్వారా చెప్పించుకుని గుంటూరులోని డీఈవో కార్యాలయం లేదా ఆ చుట్టుపక్కల పాఠశాలల్లో ఎక్కడ పదవీ విరమణ ఖాళీలుంటే అక్కడ చేరిపోవాలనే ఎత్తుగడతో ఉన్నారు. వీరి ఆశలకు గండి పడేలా తమ అనుమతి లేకుండా ఎవరికీ విధులు కేటాయించవద్దని, వారి సేవలను ఎలా వినియోగించుకోవాలో కౌన్సెలింగ్ పెట్టి నిర్ణయిస్తామని కమిషనర్ సూచించటంతో విద్యాశాఖ అధికారులు కంగుతిన్నారు. ఇప్పటికే జిల్లాలో కొందరు ఉపాధ్యాయులను వారు కోరుకున్న చోటకు సర్దుబాటు చేశారని, దీని వెనుక లాబీయింగ్‌లు పని చేశాయని ఫిర్యాదులు వెళ్లటంతో కమిషనర్ కార్యాలయం అప్రమత్తమై తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చర్చ జరుగుతుండగా విద్యాశాఖ అధికారుల గొంతులో మాత్రం వెలక్కాయ పడినట్లైంది. .

70 మందికి కౌన్సెలింగ్!: జిల్లాలో 70 మంది డీఈవో పూల్ కోటాలోకి వచ్చారు. ప్రస్తుతం వీరికి ఒకటి రెండు రోజుల్లో కౌన్సెలింగ్ నిర్వహించాలనే ఆలోచనలో విద్యాశాఖ వర్గాలు ఉన్నాయి. గత కౌన్సెలింగ్ సమయంలో ఎక్కడైతే ఖాళీలు ఉన్నాయో ప్రస్తుతం వాటినే నోటీపై చేసి వాటిలోనే కోరుకోవాలని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయా వర్గాలు తెలిపాయి. దాంతో కొందరు ఉపాధ్యాయులు లబోదిబోమంటున్నారు. కౌన్సెలింగ్ సమయంలో హాజరై ఉంటే కనీసం ఏదో ఒక దగ్గరగా ఉన్న పాఠశాలను ఎంచుకునే వాళ్లమని, ప్రస్తుతం పల్నాడులో ఉన్న పాఠశాలల్లోనే ఖాళీలు ఉన్నందున తాము అక్కడకు వెళ్లక తప్పదని, కొందరు అధికారులు, సంఘాల నేతలు చెప్పిన మాయలో పడి నిండా మునిగిపోయానని ఓ ఉపాధ్యాయుడు వాపోయారు.

కొందరికి అభయం..: పూల్ కోటాలో మీరు కోరుకున్న చోటకు పంపుతామని కొందరు ఉపాధ్యాయులకు ఇప్పటికే విద్యాశాఖ అధికారులు అభయమిచ్చినట్లు తెలిసింది. అయితే కమిషనర్ తాజా నిర్ణయంతో ఏం చెప్పాలో తెలియక సతమతమవుతున్నారు. ఈ సర్దుబాట్లకు ఎంతో కొంత ముడుపులు ముడతాయన్న వారి ఆశలు అడియాశలయ్యాయి. ఒక్క విద్యాశాఖ వర్గాలకే కాదు.. కొందరు సంఘాల నేతలకూ ఈ పరిణామం రుచించలేదని వినికిడి. వారు కూడా డీఈవోతో చెప్పి కొందరికి దగ్గరలోనే పనిచేసే అవకాశం కల్పిస్తామని కౌన్సెలింగ్ వేళ గైర్హాజరయ్యేలా చేసినట్లు ప్రచారం జరిగింది. తీరా ఇప్పుడు కమిషనర్ నిర్ణయంతో సంబంధిత ఉపాధ్యాయులకు ఎలా నచ్చజెప్పాలో తెలియటం లేదని ఓ సంఘం నేత వ్యాఖ్యానించారు. ఇటీవల కొందరు ఉద్యోగుల నుంచి డబ్బులు ఆశించి సర్దుబాటు చేయటానికి చర్యలు తీసుకోవటం వంటివి కమిషనర్ దృష్టికి వెళ్లాయని, అందులో భాగంగానే తాజాగా వీరికి ఎక్కడైతే ఖాళీలు ఉన్నాయో తిరిగి కౌన్సెలింగ్ నిర్వహించి వాటిల్లో కేటాయిస్తామని ఉన్నతస్థాయి నుంచి ఆదేశాలు ఉన్న మాట వాస్తవమేనని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఇది ఆహ్వానించదగ్గ పరిణామమని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేత బసవలింగారావు వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం విద్యాశాఖ అధికారులు, సంఘాలకు మంచిదని, దీనివల్ల తమకు ఒత్తిళ్లు ఉండవని అభిప్రాయపడ్డారు.

తక్షణమే పదోన్నతులు కల్పించాలి: జిల్లాలో మార్చి నుంచి ఆయా క్యాడర్లలో పదోన్నతులు ప్రక్రియ నిలిచిపోయినందున తక్షణమే పదోన్నతులు కల్పించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. పదోన్నతులు ఇవ్వకపోవటంవల్ల జిల్లాలో అనేక హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పటికే దీనిపై కమిషనర్‌కు మూడుసార్లు లేఖ రాసినా స్పందించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పదోన్నతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కల్తీ.. హానికారం

మొదటిపేజీ తరువాయి

ఏ ఒక్కరిపైనా చర్యలు మొదలుకాలేదు. అప్పట్లో సుమారు 15 వేల కల్తీ కారం బస్తాలు స్వాధీనం చేసుకుని శీతల గోదాముల్లోనే సీజ్ చేసినా ఇప్పటికీ వాటిని తరలించలేదు. తాజాగా మళ్లీ కల్తీ కారం తయారు చేస్తున్నారన్న ఆరోపణలతో దాడులు చేయగా తాలు కాయలతో నాసి రకం కారం తయారు చేస్తున్నట్లు గుర్తించారు. 36 నమూనాలు తీసి మళ్లీ ప్రయోగశాలకు పంపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో చాప కింద నీరులా మళ్లీ కల్తీ కారం మార్కెట్లోకి వస్తోంది.

ప్రాంతీయ ప్రయోగశాల హానికరమని గుర్తించిన వాటిలో కొన్నింటిని సంబంధిత యజమానులు కేంద్ర ఆహార ప్రయోగశాలకు పంపారు. మొత్తం 14 పంపగా వాటిలో 3 మాత్రమే హానికరం కాదని, అయితే నాసి రకం కారం అని గుర్తించారు. అదే విధంగా ప్రాంతీయ ప్రయోగశాల నాసి రకం కారంగా గుర్తించిన 4 నమూనాలను కేంద్ర ఆహార ప్రయోగశాలకు పంపగా 3 నాసివేనని తేలింది.

ఆసియాలోనే పెద్దదైన గుంటూరు మిర్చి యార్డు చుట్టూ నాసి రకం కారం తయారీ, రవాణా పెద్దఎత్తున జరుగుతోంది. గత ఏడాది దాడుల్లో ఏకంగా ఖమ్మం జిల్లా నుంచి తెచ్చిన మిరప పిప్పి కారంపొడిలో కలిపి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అప్పట్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆహార తనిఖీ అధికారులను రప్పించి దాడులు చేసి కల్తీ కారం బస్తాలను గుర్తించారు. దాడులు చేసి తొమ్మిది నెలలు గడిచినా ఆ బస్తాలను ఇప్పటికీ తొలగించలేదు. బాధ్యులపై కేసులు నమోదు చేసినా ఇంకా చర్యలు ప్రారంభం కాలేదు. నమోదు చేసిన కేసులపై విచారణ కొనసాగుతుండగానే కేసుల్లో ఉన్నవారు మళ్లీ నాసి రకం కారం తయారుచేస్తూ పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకున్నట్లయితే ఈ మాఫియా మళ్లీ పునరావృతం అయ్యేది కాదు. అప్పట్లో హడావుడి చేసిన యంత్రాంగం చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. అప్పట్లో క్రియాశీలకంగా వ్యవహరించిన వారే కేసుల నుంచి తప్పించుకోవడానికి మార్గం సుగమం చేయడంతో పెద్దఎత్తున సొమ్ములు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో కీలక పాత్ర పోషించిన అధికారి ఒకరు కేసులను నీరుగార్చడంలో తనవంతు సహకారం అందించినట్లు తెలిసింది. గుంటూరు యార్డు సమీపంలోనే తాలు కాయలతో నాసి రకం కారం తయారు చేస్తున్న మిల్లును ఇటీవల తనిఖీల్లో అధికారులు గుర్తించారు. గతేడాది దాడుల్లో ఇక్కడ నాసి రకం కారం తయారీ జరుగుతున్నట్లు ఫలితాల్లో తేలింది. ఇదే యజమాని 2002లో కూడా నాసి రకం కారం కేసులో జైలుకెళ్లారు. బాధ్యులపై కఠిన చర్యలు లేకపోవడంతో కల్తీ కారం తయారీ పునరావృతమవుతూనే ఉంది.

తాలు కాయల విక్రయాలవల్లే...

గుంటూరు మిర్చి యార్డులో తాలు కాయల విక్రయాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. నాణ్యతలేనివి క్వింటా రూ.1000కే విక్రయిస్తున్నారు. వీటిని కొనుగోలు చేస్తున్న మిల్లుల యజమానులు కొందరు కారంలో కల్తీ చేసి విక్రయిస్తున్నారు. తాలు, వర్షానికి తడిసి, వివిధ చీడపీడలతో రంగు మారిన కాయలను కారం తయారీలో కొందరు వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఎరుపు రంగు రావడం కోసం రసాయనాలు, రంగులు కలుపుతున్నారు. ఖమ్మం నుంచి వచ్చే మిరపకాయల పిప్పి ఆగిపోయిన నేపథ్యంలో ఎక్కువ మంది తాలుతో కారం తయారీకి శ్రీకారం చుట్టగా మార్కెట్లోకి వస్తోంది. దీనిని రోజువారీగా ఎక్కువగా ఉపయోగించే అల్పాహారశాలలు, చికెన్ విక్రయించే దుకాణాలు, హోటళ్లు, క్యాటరింగ్ వారికి తక్కువ ధరకు విక్రయిస్తుండడం, స్థానికంగా లభిస్తుండడంతో వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. దాంతో తాలుతో తయారు చేసే కారంలో రసాయనాల వినియోగంవల్ల ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయి.

అరకొర సిబ్బందితో లోపించిన పర్యవేక్షణ

జిల్లాలో ఆహార కల్తీ నియంత్రణకు అధికారుల కొరత వెంటాడుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం పట్టణాల్లో ప్రతి 50 వేల మందికి ఒకరు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షమందికి ఒకరు ఆహార కల్తీ నియంత్రణ ఇన్‌స్పెక్టరు ఉండాలి. ఈ లెక్కన గుంటూరు నగరంలోనే 20 మంది ఆహార తనిఖీ అధికారులు ఉండాలి. అయితే జిల్లా మొత్తానికి ఒక అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు క్లర్క్‌లు మాత్రమే ఉన్నారు. దీనికితోడు జిల్లాలో నెలకు ఐదు నుంచి ఆరుసార్లు ప్రముఖుల పర్యటనలు ఉండటం, న్యాయస్థానంలో కేసులకు హాజరుకావడానికే ఉన్న సిబ్బంది సరిపోతున్నారు. దీంతో ఆహార కల్తీపై పర్యవేక్షణ నామమాత్రంగా కొనసాగుతోంది. ఏదైనా ఫిర్యాదు వస్తే వెళ్లి తనిఖీలు చేసి కల్తీ సరుకులను గుర్తిస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న కల్తీ కారం మాఫియా చాపకింద నీరులా కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉంది. గుంటూరు పట్నంబజారు కేంద్రంగా ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తోంది. దాడుల్లో పట్టుబడినప్పుడు రెండు రోజులు హడావుడి మినహా మిగిలిన రోజుల్లో యథావిధిగానే నాసి రకం కారం విక్రయాలు కొనసాగుతాయని, రోజువారీగా ఎక్కువగా ఉపయోగించేవారు అడిగి మరీ తక్కువ ధరకు వచ్చే నాసి కారం కొనుగోలు చేస్తున్నారని పట్నంబజారుకు చెందిన టోకు వ్యాపారి ఒకరు చెప్పడం గమనార్హం.

మూడుసార్లు పట్టుబడితే జిల్లా బహిష్కరణ

జిల్లాలో నాసి కారం తయారీ ఆరోపణలతో దాడులు చేసి 36 నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపాం. 25 రోజుల్లో ఫలితాలు వచ్చిన తర్వాత కేసులు నమోదు చేస్తాం. గత ఏడాది జరిగిన దాడులకు సంబంధించి కేసులు విచారణలో ఉన్నాయి. హానికరమైన కారంగా గుర్తిస్తే రూ.5 లక్షల జరిమానా, జైలుశిక్ష పడే అవకాశం ఉంది. వరుసగా మూడుసార్లు పట్టుబడితే వారిని జిల్లా నుంచి బహిష్కరిస్తాం. కల్తీకి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగినా శిక్ష మాత్రం తప్పదు.

- గౌస్‌మొహిద్దీన్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్, గుంటూరు

డుమ్మా కొడుతూ.. డమ్మీని చేస్తూ..

మొదటిపేజీ తరువాయి

పొలాల వద్దకు వెళ్లి వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలను భాగస్వాముల్ని చేసి ప్రభుత్వ నిర్దేశిత అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి.



క్షేత్రస్థాయిలో శిక్షణ నిర్వహిస్తున్న అధికారులు

దక్కని ప్రయోజనం: ఏటా రైతు శిక్షణ కేంద్రం ద్వారా 450-600 శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సివుండగా 2016-2017 ఖరీఫ్ సీజన్లో 450కి పైగా పెట్టినట్లు రికార్డులు చెబుతున్నాయి. వీటి నిర్వహణకు ప్రభుత్వం ఏటా రూ. 10 లక్షల వరకు కేటాయిస్తోంది. సాగర్ ఆధునికీకరణ పథకం కింద పల్నాడులో ఒక్కో శిక్షణకు రూ.15,800 చొప్పున, డెల్టాలో రాష్ట్రాభివృద్ధి ప్రణాళిక పథకం(ఎస్‌డీపీ) కింద ఒక్కో శిక్షణకు రూ.6 వేల వంతున, గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద శిక్షణకు రూ.1.65 లక్షలు లెక్కన మంజూరు చేస్తున్నారు. అయినా ఆశించిన మేరకు ప్రయోజనం లభించడం లేదు.

విధులకు విముఖం

శిక్షణ కేంద్రంలో పని చేయటానికి అధికారులు ఇష్టపడటం లేదు. క్షేత్రస్థాయికి వెళ్లకుండా కేవలం ఇద్దరు, ముగ్గురితో కార్యక్రమాలను మొక్కుబడిగా నిర్వహిస్తూ కాలం గడిపేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం నలుగురు ఏడీఏలకు ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఇక్కడ పోస్టింగ్‌లు ఇచ్చినా ఏడీఏలు, ఏవోలు పని చేయటం లేదు. నెలలో రెండు నుంచి మూడు వారాలు క్షేత్రస్థాయిలో వందల కిలోమీటర్లు తిరుగుతూ కష్టపడి పని చేయటం ఇష్టం లేని... విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల డీలర్లు, వ్యాపారుల నుంచి డబ్బులు దండుకోవచ్చుననుకొనే కొందరు ఎంతైనా సమర్పించుకొని అనుకూలమైన చోట్లకు బదిలీపై వెళ్లిపోతున్నారు. ఆ అవకాశం లేని మరి కొందరు సెలవులు పెట్టేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ క్రమంలో ఇక్కడ పోస్టింగ్ పొందిన ఇద్దరు ఏడీఏలు డిప్యూటేషన్‌పై వేరే చోట్ల విధులు నిర్వర్తిస్తుండగా మరొకరు సెలవుపై వెళ్లారు. ప్రస్తుతం ఒక్క ఏడీఏ మాత్రమే పని చేస్తున్నారు. ముగ్గురు ఏవోలకుగాను ఒకరు డిప్యూటేషన్‌పై బయటకు వెళ్లగా మరొకరు సెలవులో ఉన్నారు. ఒక్కరు మాత్రమే కార్యాలయానికి వస్తున్నారు. 80 శాతం అధికారులు విధులకు దూరమైతే కేవలం 20 శాతం మంది ఏడాదిలో వందల సంఖ్యలో శిక్షణలు నిర్వహించాల్సివచ్చి లక్ష్యం మేరకు పూర్తి చేసినట్లుగా రికార్డుల్లో చూపుతున్నారు. దీనివల్ల చిన్న, సన్నకారు రైతులు నష్టపోతుండగా శిథిలావస్థకు చేసిన భవనంలో కేంద్రాన్ని కొనసాగిస్తుండడం కూడా శిక్షణకు ఇబ్బందిగా పరిణమిస్తోంది.

వాహనాల్లేక అవస్థలు

అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాల్సివుండడంతో కేంద్రానికి ఓ జీపు, వ్యాన్ కేటాయించారు. ఐదేళ్ల కిత్రం డ్రైవరు ఉద్యోగ విరమణ చేయగా జీపును పక్కన పెట్టడంతో తుప్పుపట్టి దెబ్బతింది. దాంతో దానిని వేలంలో విక్రయించారు. వ్యాన్‌ను ఐదేళ్లపాటు వినియోగించకుండా కార్యాలయం ఆవరణలో ఉంచడంతో శిథిలావస్థకు చేరింది. తిరిగి దానిని వినియోగంలోకి తీసుకురావాలంటే రూ.5 లక్షలు వెచ్చించాలి. డ్రైవరు లేడని వ్యాన్‌ను బయట వదిలేశారు. ఇలా రెండు, మూడేళ్లపాటు వదిలేస్తే రూ.30 లక్షల విలువైనది పూర్తి దెబ్బతింటుంది. సొంత వాహనాలు లేకపోవటంతో ఉన్న కొద్ది మంది అధికారులు ప్రైవేటు వాహనాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ నిర్వహణకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద 66, ఎస్‌డీపీ కింద 100 శిక్షణలు నిర్వహించాలి. ఇప్పటి వరకు 20 శాతం కూడా పూర్తి కాలేదు. మరో నెల రోజుల్లో ఖరీఫ్ సీజన్ ముగుస్తుంది. ఏడీఏలు, ఏవోలు లేకపోవటంతో లక్ష్యం మేరకు పని చేయలేకపోతున్నారు. ఇప్పటికే జొన్న పరిశోధన కేంద్రాన్ని బాపట్ల నుంచి నంద్యాలకు తరలిస్తూ వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకవర్గం నిర్ణయించింది. ఈ కేంద్రం పరిస్థితీ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో దీనిని మూసివేయటం లేదా ఇతర ప్రాంతాలకు తరలించడమో జరిగి అన్నదాతలు బాగా నష్టపోయే పరిస్థితి వస్తుంది. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ ఉన్నతాధికారులు స్పందించి ఈ కేంద్రంలో పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉంది.

అధికారుల్లేకే ఇబ్బంది



ఏడీఏ, ఏవోలు లేకపోవటంవల్ల రైతులకు శిక్షణలు నిర్వహించడం కష్టంగా ఉంది. వ్యవసాయ కమిషనరేట్ నిర్దేశించిన అంశాలపై అందుబాటులో ఉన్న అధికారులు, సిబ్బందితో కార్యక్రమాలు జరుపుతున్నాం. సొంత వాహనాలు లేకపోవడంవల్ల పల్నాడు ప్రాంతానికి వెళ్లి రావాలంటే బాగా ఇబ్బందిగా ఉంది. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరా. ఏడీఏ, ఏవోలను నియమించాలని అడిగా. త్వరలో సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నాం.

- శివకుమారి, డీడీ, రైతు శిక్షణ కేంద్రం

మీరే ఆదుకోవాలి..!

ప్రజావాణిలో బాధితుల వినతి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: 'ఎవరి అండదండలు లేని నిస్సహాయులం.. మీరే ఆదుకోవాలి' అని జిల్లా కలెక్టరు కోన శశిధర్‌ను బాధిత జనాలు వేడుకొన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు తరలి వచ్చారు. కలెక్టరును కలిసి అర్జీలు అందజేశారు. వివరాలివీ.

పింఛను మంజూరు చేయటం లేదు



తల్లితో కలిసి వస్తున్న దాసరి రవికిరణ్

అమరావతి మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన దాసరి రవికిరణ్(34) పుట్టుకతోనే ఎముక క్యాన్సర్ వ్యాధిగ్రస్థుడు. పూర్తిగా నడవలేని పరిస్థితి. తల్లిదండ్రులు కూలి పనులు చేసి కుమారుడి బాగోగులు చూసుకుంటున్న తరుణంలో ఏడాది కిందట అనారోగ్యంతో తండ్రి మరణించాడు. దీంతో తల్లి ప్రభావతి రవికిరణ్ సంరక్షణ చూస్తున్నారు. వైద్యంతో పాటు ఇతర ఖర్చులు పెరిగిపోవటంతో ఇంటిని విక్రయించారు. వికలాంగుల పింఛన్ కోసం దరఖాస్తు చేయగా వైకల్య ధ్రువీకరణ పత్రం ఉంటేనే మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. జీజీహెచ్ అధికారుల చుట్టూ ఏడాదిగా తిరుగుతున్నా వైద్యాధికారులు ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా తిప్పించుకుంటున్నారు. ధ్రువీకరణ పత్రం ఇప్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

పరిహారానికి వినతి

ఎస్సీ విద్యార్థినిని వేధిస్తున్న వ్యక్తులపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో ఓ సామాజిక వర్గం మూకుమ్మడిగా ఎస్సీలపై దాడులు చేసి గాయపర్చారని వినుకొండ పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన బాధితులు సురేంద్ర, సంతోష్, ఏసుదాసు సుశీల, మస్తానమ్మ తదితరులు పేర్కొన్నారు. దాడుల్లో గృహోపకరణాలు పాడవటంతో ఆర్థికంగా నష్టపోయామన్నారు. వినుకొండ పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను జైలుకు పంపారన్నారు. ప్రభుత్వం నుంచి తమకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిందితుల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు.



గోవిందాపురం సర్పంచి రామతులశమ్మతో కలిసి మాట్లాడుతున్న గురజాల వైకాపా ఇన్‌ఛార్జి కాసు మహేష్‌రెడ్డి

నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు: కాసు మహేష్‌రెడ్డి, గురజాల వైకాపా ఇన్‌ఛార్జి



పరిహారం ఇప్పించాలని కోరుతున్న వినుకొండ ఇందిరానగర్ కాలనీకి చెందిన బాధిత ఎస్సీలు

పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం కోసం మాచవరం మండలం గోవిందాపురం, రేగులగడ్డ, మోర్జంపాడు గ్రామాల్లో ప్రభుత్వం పునరావాస కాలనీలు నిర్మిస్తుంది. గోవిందాపురం నిర్వాసితులకు కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తవకపోవటంతో 50 కుటుంబాల వారు గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. స్థానికంగా రాజకీయ కారణాలతో ఆర్‌డబ్ల్యూఎస్ తాగునీటి పథకం మోటార్‌ను అయిదు రోజుల కిందట అధికారులు తొలగించారు. గృహాలకు విద్యుత్తు కనెక్షన్‌ను తీసేశారు. వారం రోజులుగా తాగునీరు, విద్యుత్తు లేకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను ప్రశ్నిస్తే గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఒత్తిడి చేయటంతో ఆ విధంగా చేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. దీనిపై సర్పంచి మూలగొండ్ల రామతులశమ్మ, గ్రామస్థులను తీసుకొచ్చి కలెక్టరు కోన శశిధర్‌కు పరిస్థితిని వివరించగా రెండు రోజుల్లో పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తాం.

సరకులు నాణ్యంగా లేకపోతే వెనక్కి పంపండి

సీడీపీవోలకు మంత్రి పరిటాల సునీత ఆదేశం



ప్రీస్కూలులో చిన్నారులతో మంత్రి సునీత

మంగళగిరి, న్యూస్‌టుడే : నాణ్యమైన విద్య అందించటానికే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీమోడల్ స్కూల్సుగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పరిటాల సునీత చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని బ్యాంకుకాలనీలోని అంగన్‌వాడీ ప్రీమోడల్ స్కూలును సోమవారం ఆమె పరిశీలించారు. చిన్నారులకు కల్పించిన వసతులు పరిశీలించిన ఆమె కేంద్రం నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు మేలు చేయటానికి నిర్దేశించిన అన్నఅమృతహస్తం పథకం సక్రమంగా అమలు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నఅమృత హస్తం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యం, గుడ్డు, కందిపప్పు, పాలు నాణ్యత లేకపోతే వాటిని వెనక్కి పంపాలని సీడీపీవోలను ఆదేశించామని అన్నారు. నాణ్యత లేని సరకులు తీసుకుంటే సీడీపీవోలపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల సీడీపీవోలు రాజీ ధోరణితో ఉంటున్నారని వారిని మందలించి దారిలో పెట్టామని తెలిపారు. అంగన్‌వాడీ ప్రీస్కూలులో చిన్నారులతో ఆమె కొద్ది సేపు గడిపారు. గుడ్లు, ఇతర సరకుల నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు కూర్చోటానికి కావాల్సిన కుర్చీలు సమకూర్చటానికి దాతల సహకారాన్ని ఆమె కోరారు. ఇందుకోసం సర్పంచులు, పురపాలక సంఘ అధ్యక్షులు సహకారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘ అధ్యక్షుడు గంజి చిరంజీవి, కమిషనర్ నాగేశ్వరరావు, పీడీ సుఖజీవనరావు, సీడీపీవో భారతి, డీఈ పంచుమర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రయోజనాలున్నా పాటిస్తున్న వారు తక్కువే..

- విద్యుత్తు బిల్లుల 'ఆన్‌లైన్' చెల్లింపులు 10 శాతానికి లోపే..
- గుంటూరు కంటే కృష్ణా కొంత నయం...
- ప్రయోజనాల ప్రచారానికి అధికారుల కసరత్తు



తెనాలి టౌన్, న్యూస్‌టుడే

విద్యుత్తు బిల్లులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలంటూ అధికారులు చేస్తున్న ప్రచారం ప్రజలకు పూర్తి స్థాయిలో చేరటం లేదు. మీ-సేవ కేంద్రాల ద్వారా చెల్లిస్తే సేవా రుసుము ఉంటుంది, కాని ఆన్‌లైన్ చెల్లింపులకు అదనపు భారం ఉండదు. అంతేకాక చెల్లింపుల కోసం కార్యాలయాలకు వెళ్లి పొడవాటి క్యూలైన్లలో నిలవాల్సిన పని లేదు. నిర్ణీత సమయం కూడా లేదు. 24 గంటలలో ఏ సమయంలోనైనా ఇంటి దగ్గరి నుంచే చెల్లించుకోవచ్చు. బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు విద్యుత్తు శాఖ వెబ్‌లోకి వెళ్లి, సర్వీస్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేసి ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలు, మరుసటి క్షణం నుంచి తమ ఖాతా నుంచి బిల్లు మొత్తాన్ని చెల్లించుకోవచ్చు. ఈ విధానాన్ని పాటించి, వెబ్‌లో తమ సర్వీసు నమోదు చేసుకోవటం ద్వారా ప్రతి నెలా బిల్లు మొత్తం ఎంత? చివరి తేదీ ఏదీ? మొదలైన సమాచారం అంతా నేరుగా వారి ఫోన్‌కు సంక్షిప్త సమాచారం ద్వారా చేరుతుంది. ఇదంతా కూడా పూర్తి ఉచితమే. అయితే ప్రయోజనాలు మిక్కిలిగా ఉన్నా మన ప్రాంతంలో ప్రజలు ఇంకా ఈ విధానం వైపు ఆకర్షితులు కావటం లేదు. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో మొత్తం విద్యుత్తు కనెక్షన్లు సుమారుగా 11.5 లక్షలు. వాటిల్లోంచి ఇప్పటి వరకు గత నెల బిల్లు చెల్లించిన వారు 7.26 లక్షల మంది. అయితే వీరిలో కేవలం 60 వేల మంది మాత్రమే ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించారు. అంటే మొత్తం సుమారు 8 శాతం మంది మాత్రమే ఈ విధానాన్ని పాటించారు. మిగిలిన వారు నగదు లావాదేవీలే చేశారు. అదే విధంగా కృష్ణా జిల్లాలో చూసుకుంటే మొత్తం విద్యుత్తు కనెక్షన్లు సుమారుగా 12 లక్షలు, అయితే వాటిల్లో ఇప్పటి వరకు గత నెల విద్యుత్తు బిల్లు చెల్లించిన వారు 8.80 లక్షల మంది. వీరిలో 89 వేల మంది మాత్రమే ఆన్‌లైన్ ద్వారా బిల్లు కట్టారు. మిగిలిన వారు పాత పద్ధతే పాటిస్తున్నారు.. ఈ జిల్లాలో ఆన్‌లైన్ చెల్లింపులు పదిశాతం. ఇదే పరిస్థితి ప్రతి నెలా కూడా కనిపిస్తూ ఉండటం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు నగదు లావాదేవీలు తగ్గించాలని కృతనిశ్చయంతో ఉండటంతో విద్యుత్తు అధికారులు ఆన్‌లైన్ బిల్లుల చెల్లింపులపై విస్తృత ప్రచారానికి సమాయత్తం అవుతున్నారు. ప్రతి దుకాణం, ఇంటికి సమాచారం చేరేలా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. సెప్టెంబర్ తొలి వారం నుంచి ఈ ప్రచార కార్యక్రమాలు మొదలు కానున్నాయి.



మిర్చి రైతులకు రూ.5.90 కోట్ల ప్రభుత్వ రాయితీ

నడికూడి (దాచేపల్లి), న్యూస్‌టుడే : పల్నాడు ప్రాంతంలోని మిర్చి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5.90 కోట్లకు రూ.5.74 కోట్ల రాయితీ వచ్చినట్లు పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ అధ్యక్షుడు మునగా నిమ్మయ్య చెప్పారు. సోమవారం స్థానిక యార్డు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కృషితో నడికూడి యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని పెట్టినట్లు తెలిపారు. దాదాపు రెండు నెలల పాటు మాచర్ల, గురజాల నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 2,200 మంది రైతులు 34,540 క్వింటాళ్ల మిర్చిని బయ్యర్లు కొన్నట్లు పేర్కొన్నారు. క్వింటా ధర సగటున రూ.4 వేలు పడిందన్నారు. ఆ క్వింటాకు రూ.1500 చొప్పున ఒక్కొక్కరికీ 20 క్వింటాళ్లకు రూ.30 వేల రాయితీని ప్రభుత్వం ఇచ్చినట్లు వివరించారు. యార్డు ద్వారా మిర్చిని అమ్ముకున్న వారికి ఇప్పటి వరకు రూ.5.74 కోట్ల రాయితీ వచ్చినట్లు చెప్పారు. మిగతా రూ.24 లక్షల రాయితీ కూడా త్వరలో వస్తుందన్నారు. ఆ రైతుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతాయని చెప్పారు. అయితే యార్డులో మిర్చి సాధారణ అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. పల్నాడు రైతులకు రూ.5.90 కోట్ల రాయితీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. దీనికి విశేష కృషి చేసిన యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి మూలగొండ్ల వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వం నుంచి ఉత్తమ అధికారి అవార్డు కూడా అందుకున్నట్లు పేర్కొన్నారు. ఆయనను ఘనంగా సత్కరించారు. సమావేశంలో డైరెక్టర్ వల్లంబొట్ల అమర్, పర్యవేక్షకులు బాలశౌరి, శివారెడ్డి, సాంబశివరావు, ఏఎమ్మెస్ బోసుబాబు పాల్గొన్నారు.